ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 02, సెప్టెంబర్ 2025 16 పేజీలు



# జిల్లాలో.. బెల్ట్ బాంబులు!

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** పల్లెలు, పట్టణాలు అని లేకుండా బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కిరాణా షాపుల మాటున కొందరు రహస్య వేలం పాట ద్వారా బెల్ట్ షాపులను దక్కించుకొని మద్యాన్ని దర్జాగా అమ్ముతున్నారు. లైసెన్సుడ్ మద్యం దుకాణాల్లో కన్నా కొన్ని గ్రామాలు, పట్టణ,నగర శివారు ప్రాంతాల్లో ని కొన్ని బెల్టు షాపుల్లో అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పల్లె పల్లె కు, పట్టణాల్లోని గల్లి గల్లి కి బెల్టు దుకాణం దర్శనమిస్తుంది.





నగరంలోని ఓ ప్రాంతంలో నడిరోడ్డుపై వాహనాలు ఆపి మద్యం సేవిస్తున్న దృశ్యాలు

జిల్లాలో మంచినీరు దొరకని ప్రాంతాలు ఉన్నాయేమోగాని మద్యం దొరకని ఊరు వాడా అంటూ ఎక్కడా లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్యం పాలసీని పకడ్బందీగా అమలుపరుస్తున్న ఆబ్కారీ శాఖ అధికారులు అక్రమ మద్యంపై దృష్టి సారించడం లేదు. మద్యం వ్యాపారులకు టార్గెట్లు పెంచి మరీ మద్యం విక్రయాలు జరిపిస్తున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు. అనుబంధ దుకాణాల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నా మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్న సిండికేట్ మద్యం వ్యాపారులను కట్టడి చేయలేకపోతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంతోపాటు పట్టణాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో

2వ పేజీలో...

- పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు
- కిరాణా షాపుల మాటున అక్రమ మద్యం దందా
- పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా పగలు, రాత్రుళ్లు యదేచ్ఛగా మద్యం విక్రయాలు
- హైవే దాబాల్లోను నిరంతరం మద్యం సరఫరా
- అర్ధరాత్రులు రోడ్లపై తాగుబోతుల వీరంగాలు, ముష్టి యుద్ధాలు
- శాంతి భద్రతల సమస్యలు
- తలెత్తుతున్న పట్టించుకోని ఖాకీలు
- మామూ(ళ్లు)లుగానే తీసుకుంటున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో ఇక ఏరులై పారనున్న మద్యం

# ఇందిరమ్మ ఇండ్లకు.. సింగరేణి శాపం

- కూలిన ఇండ్లలోనే జీవనంసాగించాలి
- కొత్త ఇండ్లు కట్టుకోవడానికి రాజుపేట భూమి గ్రామస్తులది కాదు
- సింగరేణి అనుమతి లేకుండా పథకం అమలుకు అవకాశం లేదు
- ఇంటి నెంబర్లు భూ యాజమాన్యపు హక్కులు కావు



భాగస్వామ్యంతో నడుస్తున్న సింగరేణి సంస్థ ఇందిరమ్మ ఇండ్లు

2వ పేజీలో...

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సింగరేణి సంస్థ మోకాళ్లడ్డుతుంది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమ అమలులో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అత్యంత వెనుకబడి ఉందని నివేదికలు అందుతున్న తరుణంలో ఏకంగా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల

# సీఎం పర్యటన.. మళ్లీ వాయిదానేనా?

- నియోజకవర్గ ప్రజలకు మిగిలింది అయోమయమే
- హడావుడి అధికారులే..
- అధికారిక ప్రకటన మాత్రం లేదు
- మూడోసారి కూడా సీఎం రాకపై అనుమానాల ముసురు
- వాగ్దానాలే తప్ప, వాస్తవం ఎప్పుడో? ప్రజలలో అసంతృప్తి

చంద్రుగొండ ప్రభాతవార్త
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన గత నెల రోజుల నుండి దోబుసులాట ఆడుతుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారు అంటూ ఆ పార్టీ ముఖ్య నాయకులు ఏర్పాటులను చేసేదానిలో నిమగ్నమైనారు గత నెల 21న మంచి ముహూర్తం బాగుంది అంటూ ముఖ్యమంత్రి పర్యటన నియోజకవర్గ ఎమ్మెల్యే,

2లో...



# గోదావరి.. తగ్గుముఖం

- ప్రమాద హెచ్చరికలన్నీ ఉపసంహారణ
- నేడు సాధారణ స్థాయిలో ప్రవాహం
- ఊపిరి పీల్చుకున్న అధికార యంత్రాంగం

భద్రాచలం వద్ద గోదావరి నది తగ్గుముఖం పట్టింది. గత రెండు రోజులుగా అనూహ్యంగా పెరిగి ఉరుకలు, పరుగులు పెట్టించిన గోదావరి సోమవారం అదే స్థాయిలో తగ్గుముఖం పట్టింది. కాగా ఈ ఏడు గోదావరి నీటిమట్టం గరిష్టంగా 51,90 అడుగుల వరకు చేరి ప్రవాహించగా ఆ తరువాత తగ్గుముఖం పట్టింది. ఉన్నట్టుండి ఆదివారం ఉదయం 8.54 అడుగులకు చేరుకుని రెండువ ప్రమాద హెచ్చరికను దాటి ప్రవాహించిన గోదావరి మధ్యాహ్నం 1 గంటకు 47.90 అడుగులు చేరుకోగా రెండవ ప్రమాద హెచ్చరికను సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ ఉపసం హరించారు. ఆ తరువాత క్రమంగా తగ్గుముఖం పట్టిన గోదావరి సోమవారం ఉదయం 6 గంటలకు చేరుకోగా 47.10 అడుగులకు చేరుకుంది.
భద్రాచలం, ప్రభాతవార్త

7 గంటలకు 47 అడుగులకు చేరుకోగా, 8 గంటలకు 46.80 అడుగులు, 9 గంటలకు 46.70 అడుగులు, 10 గంటలకు 46.50, 11 గంటలకు 46.20 అడుగులు, 12 గంటలకు 46 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 45.80, 2 గంటలకు 45.30 అడుగులు, 3 గంటలకు 44.90 అడుగులు, 4 గంటలకు 44.50, 5 గంటలకు 44.10 అడుగులు, 6 గంటలకు 43.60 అడుగులు, రాత్రి 7 గంటలకు 43.10 అడుగులు,

2లో..

# జిల్లాలో " బెల్టు" బాంబులు.!

(మొదటి పేజీ తరువాయి..)

మద్యం షాపులు దక్కించుకున్న మద్యం వ్యాపారులు అడ్డదారిలో అనుబంధ దుకాణాలకు తెరలేపారు. తమ ఆధీనంలో ఉన్న బెల్టుషాపుల ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు జరుపుతూ, బెల్ట్ షాపుల్లో మరికొంత పెంచి మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారు. జిల్లా కేంద్రంతోపాటు, మండల కేంద్రాల్లో ఉన్న కొన్ని మద్యం షాప పుల నుంచి వారి అనుబంధ దుకాణాలకు ప్రతిరోజు ఆటోల్లో ఆయా బ్రాండ్ల మద్యం క్వార్టర్, ఆఫ్ బాటిళ్ళు సరఫరా చేస్తారు. డిమాండ్ బట్టి కొన్ని ప్రాంతాల్లో బీర్ లిక్కర్ కొన్ని ప్రాంతాల్లో ఆపై క్యాటగిరి మద్యం బ్రాండ్లను అధిక సంఖ్యలో ఎమ్మార్పీకి మించి మందుబాబులకు విక్రయిస్తుంటారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగించే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ ఉండడం కొసమెరుపు.

**ధాబాల్లోనూ మద్యం సర్వఫ్రా..**

హైవేల పక్కనే ఉన్న దాబాల్లో మద్యం సరఫరా, విక్రయాలు చేపట్టవద్దని అధికారులు ఆదేశాలు జారీచేసినా దాబాల్లో మాత్రం పగలు, రాత్రి నిరంతర మద్యం సరఫరా కొనసాగుతూనే ఉంది. ధాబాల నిర్వాహకులను ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ చేసినా వారి తీరులో మాత్రం మార్పు కనబడటం లేదు. సాక్షాత్తు జిల్లా పోలీస్ బాస్ దాబాల్లో మద్యం సరఫరా, విక్రయాలు జరిపితే చట్టప్రకారం కఠినచర్యలు చేపడతామని హెచ్చరించారు. బయట ఫ్యామిలీ రెస్టారెంట్లు అని బోర్డులు పెడుతున్న దాబా నిర్వాహకులు లోపల మాత్రం యధేచ్ఛగా



హైవేలో దాబాల్లో మద్యం సిట్టింగ్ దృశ్యాలు

మద్యం సరఫరా సాగిస్తున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు అక్రమ మద్యం సరఫరా, అక్రమాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



**అర్ధరాత్రులు నడి రోడ్లపై వాహనాలు నిలిపి మద్యం సేవిస్తూ హగామా..**

అర్ధరాత్రులు ఒంటిగంట రెండు దాటిన తర్వాత కూడా కొందరు మందుబాబులు నడిరోడ్లపై వాహనాలు ఆపి మద్యం సేవిస్తూ హంగామా సృష్టిస్తున్నారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల్లో అర్ధరాత్రి దాటిన తర్వాత బర్త్ డే పార్టీల పేరుతోను నడిరోడ్లపై మద్యం సేవిస్తూ హంగామా సృష్టిస్తున్నారు. సమయం మించినా ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపుల్లో మద్యం దొరుకుతుండడంతో మందుబాబుల ఆగడాలకు అంతే లేకుండా పోతుంది. నడిరోడ్డుపై మద్యం సేవిస్తుండగా అటుగా వెళ్లే వాహనదారులను కావాలని వారితో గొడవకు దిగడం, ఒక్కోసారి భౌతికదాడులకు పాల్పడటం అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

బహిరంగ మద్యపానం నిషేధం అని పోలీసులు చెబుతున్న కొందరు మందుబాబులు చెవికి ఎక్కించుకోవడం లేదు. ఇలాంటి వారిపై కాఠీలు కఠిన చర్యలు చేపట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెల్లో ఏరులై పారనున్న మద్యం.?

**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇక పల్లెల్లో మద్యం ఏరులై పారనుంది.**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక సమస్యాత్మక ప్రాంతాలు వున్నాయి. ఆయా గ్రామాలు పల్లెల్లో రాజకీయ కక్షలు కార్పన్యాలు నేపథ్యంలో మద్యం ప్రభావం వల్ల శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశాలు చాలా వరకు కనిపిస్తున్నాయి. సమయం మించినా అర్ధరాత్రులు మద్యం దొరుకుతుండడంతో పల్లెల్లో ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇందిరమ్మ ఇండ్లకు సింగరేణి శాపం

(మొదటి పేజీ తరువాయి..)

కట్టవద్దంటూ రాజుపేట వాసులకు హుకుం జారీచేస్తూ లబ్ధిదారులుగా ఎంపికైన నిరుపేదలను అయోమయంలో పడవేసింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామం ఇప్పటికే ఐదు దశాబ్దాలుగా ఎటువంటి అభివృద్ధికీ నోచుకోక ప్రభుత్వ పథకాల అమలుకు అవకాశంలేక కునారిల్లుతున్న గ్రామంగా పరిగణించబడుతుంది. తాజాగా సింగరేణి సంస్థ ఈ గ్రామంపై మరోబాంబు వేసింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సింగరేణి అనుసరిస్తున్న విధానాలు గూడుకోసం ఎదురుచూస్తున్న నిరుపేదల పాలిట శాపాలుగా పరిణమించాయి. రాజుపేట గ్రామంలో సుమారు 250కుటుంబాలు జీవనం సాగిస్తుండగా పక్కా ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు పథకంలో లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజాప్రభుత్వం స్వీకరించిన ధరఖాస్తుల ఆధారంగా ఈ గ్రామంలో కూడా లబ్ధిదారులను గుర్తించడం జరిగింది. ఇటీవల విడుదల చేసిన జాబితాలో అత్యంత నిరుపేద వర్గానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు ఇందిరమ్మ పథకానికి అర్హులుగా ఇండ్లు కట్టుకునేందుకు పత్రాలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఇండ్ల నిర్మాణం రాజుపేట గ్రామంలో చేపట్టకూడదని సింగరేణి సంస్థ నుంచి లబ్ధిదారులకు హెచ్చరికలు అందాయి. రాజుపేట గ్రామంలో నివాసముంటున్న ప్రజలందరూ సింగరేణి సంస్థ స్థాపించనలో ఉన్న భూమిలో ఆవాసాలు ఏర్పాటుచేసుకొని ఉంటున్నారే తప్ప వారికి ఎటువంటి భూయాజమాన్యపు హక్కులు లేవని సింగరేణి స్పష్టంచేస్తూ ఓ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటుచేసి నూతన నిర్మాణాలకు



తావులేకుండా అనుక్షణం పహారాకాస్తుంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ప్రభుత్వమే నిర్మించి పంపిణీ చేసిన డబుల్‌బెడ్‌రూమ్ పథకంలోనూ ఈ గ్రామానికి చెందిన 22మంది గిరిజనులను లబ్ధిదారులుగా ఎంపికచేసి గతంలో ఇండ్ల పంపిణీ చేశారు. తాజాగా ఏర్పడిన కాంగ్రెస్‌ప్రభుత్వం పక్కా ఇండ్ల నిర్మాణానికి కొత్త మార్గనిర్దేశకాలు జారీచేస్తూ లబ్ధిదారులు తమసొంత స్థలాల్లో ఇండ్లు కట్టుకునే విధంగా వెసులుబాటు కల్పించింది. ఈ క్రమంలో దశాబ్దాలుగా తాము ఉంటున్న గుడిసెలు, కూలిపోయి శిధిలావస్థలో నివాసయోగ్యంగా లేక పరదాలు కట్టుకొని జీవిస్తున్న తమ రేకుల ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లుగా మార్చుకునేందుకు అదే స్థలాన్ని వినియోగించుకోవాలని భావించిన రాజుపేట గ్రామస్తులను సింగరేణి ఆదేశాలు తీవ్ర నిరాశా, నిస్పృహలలోకి నెట్టివేశాయి. నిన్నటివరకు మాది అనుకున్న భూమిపై మాకే హక్కులు లేవన్న నిజం తెలుసుకున్న రాజుపేట వాసులు ప్రత్యామ్నాయం లేక ఇండ్లు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అమ్మపెట్టదు.. అడుక్కోనివ్వదు అన్న చందాన సింగరేణి తమ గ్రామాన్ని ప్రభావిత గ్రామంగా గుర్తించకపోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు అవకాశం ఇవ్వకపోగా ఉన్నచోట కూడా భద్రతకలిగిన ఇండ్లను నిర్మించుకోవడానికి అడ్డుచెప్పడం దుర్మార్గమైన చర్యగా రాజుపేట గ్రామస్తులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ పథకం విస్తరించి మరింతమంది లబ్ధిదారులు ఎంపికవుతారని తమకు కూడా ఓ చక్కనిగూడు ఏర్పడుతుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న రాజుపేట గ్రామస్తులకు సింగరేణి నిర్ణయం మింగుడుపడడంలేదు. ఇదేవిషయమై మణుగూరు మున్సిపల్ అధికారులను వివరణ కోరగా.. ఇంటినెంబర్ల కేటాయింపు యాజమాన్యపు హక్కుగా పరిగణించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. అన్నివార్డుల నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తులు స్వీకరించామని అందులోభాగంగానే రాజుపేట నుంచి కూడా ధరఖాస్తులు వచ్చాయన్నారు. అర్హతమేరకే లబ్ధిదారులను గుర్తించినప్పటికీ స్వంతస్థలాలు ఉంటేతప్ప ఇండ్లు కట్టుకోవడానికి అవకాశం లేదన్నారు. కూలి కునారిల్లినా ఆ శిధిల ఇండ్లలోనే జీవనం సాగించాలి తప్ప కొత్త ఇల్లు కట్టుకోవాలంటే రాజుపేట వాసులకు అదోపెద్ద కలగా మిగులుతుందే తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో పథకం అమలుకు ప్రత్యామ్నాయం అనేది కనుచూపుమేరలో కానరావడంలేదు.

# గోదావరి తగ్గుముఖం

(మొదటి పేజీ తరువాయి..)

7.37 గంటలకు 42.90 అడుగులకు చేరుకోవడంతో సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ మొదటి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించారు. కాగా రాత్రి 8 గంటలకు 42.70 అడుగుల ఎత్తులో 9,18,164 క్యూసెక్కుల వరద దిగువకు పయనమవుతుంది.

అయితే నేడు సాయంత్రం లోపు గోదావరి నీటిమట్టం సాధారణ స్థాయికు చేరనుంది. మరో రెండు, మూడు రోజుల్లో గోదావరి ఎగువన గల ప్రాంతాల్లో అల్పపీడనం సంభవిస్తే మరలా గోదావరి నది ఉగ్రరూపం దాల్చి ప్రమాద హెచ్చరికలను దాటి ప్రవాహిస్తుందని, లేదంటే సాధారణ స్థాయిలోనే గోదావరి నది ప్రవాహిస్తుందని సంబంధిత అధికారులు అంచనా వస్తున్నారు. గోదావరి అనూహ్యంగా పెరిగిన వెంటనే సకాలంలో స్పందించి ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, సీఐ నాగరాజులకు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే గోదావరి ప్రళయం ఇప్పడే తగ్గినట్టు కాదని, మరలా వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తం ఉండాలని సూచిస్తున్నారు. విఘ్నేశ్వరుని నిమజ్జనం వరకు గోదావరి కరకట్ట వెంబడి, గోదావరి పరివాహక ప్రాంతాల వద్ద నిషేధ ఆజ్ఞలు కొనసాగుతాయని, కావున ప్రజలు ఎవ్వరూ గోదావరి వెళ్ళకూడదని సీఐ నాగరాజు తెలియజేశారు.

# సీఎం పర్యటన.. మళ్లీ వాయిదానేనా?

(మొదటి పేజీ తరువాయి..)



జారే ఆదినారాయణ., అధికారులు ఖరార్ చేసినారు దీంతో మండల కేంద్రంలోని బెండలపాడు దత్తత గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభ మహోత్సవ మరియు గృహప్రవేశ మహోత్సవానికి అధికారులు సిద్ధం చేసే అందుకు జోరు వానలో కూడా అధికారులు పనులను పర్యవేక్షించి దాదాపు పనులు పూర్తిచేసే క్రమంలో 21న ఉపరాష్ట్రపతి ఎన్నికల వంకతో 21న సీఎం పర్యటన వాయిదా పడినట్లు అధికారులు మరియు ఆ పార్టీ ముఖ్య నాయకులు తెలిపారు....మళ్లీ ఎప్పుడు అనే క్రమంలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆగస్టు 30న మళ్లీ సీఎం పర్యటన ఉంది అని పనులు పర్యవేక్షిస్తూ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు దీంతో మళ్లీ ఆ పార్టీ నాయకులు హడావుడి చేసినారు తీర 30న అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మరోసారి సీఎం పర్యటన వాయిదా పడినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు సోమవారం మళ్లీ మూడోసారి మండలంలోని జిల్లా ఉన్నత అధికారులు మండల కేంద్రంలోని హడావుడి చేసి బెండలపాడు గ్రామంలో సీఎం ప్రారంభ్భిచేఇందిరమ్మ ఇండ్లను సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించినారు అనంతరం చంద్రుగొండ మండల కేంద్రం లోని ఎలి ప్యాడ్ మరియు దామరచర్ల గ్రామ శివారు సీఎం బహిరంగ సభ ప్రాంగణ ఏర్పాట్లను వారితో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పర్యవేక్షించినారు సీఎం పర్యటన రెండుసార్లు వాయిదా పడటంతో నిర్వాహకులు దాదాపు సభ ప్రాంగణం స్టేజ్ ఏర్పాట్లు దాదాపు పూర్తి అయిన. అధికారులు మాత్రం మూడున ముఖ్యమంత్రి పర్యటన పై ఎలాంటి ప్రకటన అధికారులు పత్రికా ద్వారా తెలపకపోవడంతో మండల ప్రజలు అయోమయంలో పడ్డారు ఇప్పటికే రెండుసార్లు మండలంలో సీఎం పర్యటన వాయిదా పడడంతో మూడోసారి ...మూడున.... అయినా ముడీ పడేనా అని ప్రజలే కాదు అధికారులు కూడా అయోమయంలోనే ఉన్నట్లు తెలుస్తుంది ఇకపోతే నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాత్రం సోమవారం మరోసారి సభ ప్రాంగణం వద్ద ఈనెల మూడున సీఎం పర్యటన ఉంది దాన్ని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరినారు ఈసారి అయినా సీఎం మండలానికి వస్తారా లేక మరే వంకనైనారాకుండా ...జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రుల చేతుల మీదుగా గృహప్రవేశ కార్యక్రమాన్ని పూర్తి చేస్తారా వేచి చూడాలా మరి..

## రైతుల ధర్నా

*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లికిచెందిన పెసర రైతులు ఇటీవల కురిసిన వర్షాలకు పంట దెబ్బతిందని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం అనుబంధ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట దెబ్బతిందని, పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ తహశీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## గణపతి లడ్డూను దక్కించుకున్న ముస్లిం యువకుడు

*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బాలపేట గ్రామంలో శ్రీ విద్య గణేష్ కమిటి ఆధ్వర్యంలో పూజలందు కుంటున్న వినాయకుడి విగ్రహం వద్ద నిర్వహించిన మహాగణపతి లడ్డూ వేలంపాటలో షేక్ జానిపాషా రూ. 30,516లకు లడ్డూ పాటను దక్కించు కున్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన మండల పరిషత్ అధికారులు,ఉద్యోగులు



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాల యానికి చెందిన అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది సోమవారం నల్ల బ్యాడ్జీలు ధ రించి విధులకు హాజరయ్యారు. సిపిఎస్ ను రద్దు చేయాలని...ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట పెద్దపెటున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.పెన్షన్ విద్రోహ దినోత్స వం సందర్భంగా నిరసన కార్యక్రమాలలో భాగంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యా రు.2004 సెప్టెంబర్ 1 నుండి అమలు లోకి వచ్చిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అ మలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లను వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో జి.రవీందర్,మండల పరిషత్ పర్యవేక్షకులు తన్నీరు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబ శివరావు,స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసింహ, మండల పరిషత్ సిబ్బంది క్రాంతి కుమారి, బుజ్జి, నాగమణి, అనిల్, ఈ పంచాయతీ ఆపరేటర్లు నీరుడు నరేష్, శీలపాక వీరభద్రం, షేక్ షాహినా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా చూడండి మహాప్రభో.. . జిల్లా కలెక్టర్ కు విన్నవించిన రేపల్లెవాడ వాసి

*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం జగన్నాథ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని రేపల్లె వాడకు చెందిన ఆటో డ్రైవర్ తేజవత్ రవి సోమవారం జిల్లా కలెక్టరేట్లో ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిశారు.తాను ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా చూసి న్యాయం చేయా లని లిఖిత పూర్వకంగా విన్నవించారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది అవకతవకలకు పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.తన అకౌంట్లో జమ అయిన డబ్బులను తిరిగి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తూ ఇబ్బంది పెడుతున్నా రని రవి పేర్కొన్నారు.తన అకౌంట్లో జమైన డబ్బులతో తాను ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేలా చేయూతనివ్వాలని విన్నవించుకున్నారు.

## తక్షణం రోడ్డుకు మరమ్మత్తులు చేస్తాం

## అంచనాలు తయారు చేసి టెండర్లను పిలుస్తాం

*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*



తల్లాడ దేవరపల్లి రహదారి మరమ్మత్తులను త్వరలోనే పూర్తి చేస్తాం.. శాశ్వత పరిష్కారం కోసం అంచనాలు రూపొందించి టెండర్లు పిలుస్తాం.. అని నేషనల్ హైవే ఏఈ జి. కిరణ్ వెల్లడించారు. సోమవారం "ప్రమాదకరంగా మారిన తల్లాడ - దేవరపల్లి రోడ్డు" అనే కథనంతో వార్త దినపత్రికలో ప్రచురితం కాగా స్పందించిన విపత్తుల చైర్మన్ అయిన తహశీల్దార్ వి. సురేష్ కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, రోడ్డు భవనాల శాఖ ఏఈ మోహన్‌రావు, తల్లాడ ఈఓ ఎన్‌యుఎంవి. క్రిష్ణారావుతో కలిసి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా రింగ్ రోడ్ వద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రోడ్డు దెబ్బతినడం వలన తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టినా ప్రయజనం లేదని ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా తక్షణం వర్షం తగ్గాక పనులు చేపట్టాలని ఏఈ కిరణ్‌ను కోరగా ఆయన పై విధంగా స్పందించారు. ఖమ్మం నుండి అశ్వారావుపేట వరకు మరమ్మత్తు పనులు ప్రారంభించడం జరిగిందని, పల్లిపాడు వరకు మరమ్మత్తు పనులు పూర్తి చేయటం జరిగిందని వెల్లడిస్తూ రెండు మూడు రోజుల్లో కొత్త అంచనాలు తయారుచేసి టెండర్‌కు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, కటికి కిరణ్‌కుమార్, షేక్ జమాల్, జి. చింటు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

వర్షాకాలం కావడంతో అధికారులు అందుబాటులో ఉండాలని తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు గ్రామాల్లోనే ఉండి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇప్పటికి బిల్లుపాడు నుండి రామచంద్రాపురం వెళ్ళే వాగు పొంగి ప్రవహిస్తుందని, వైద్య సిబ్బంది గ్రామాల్లో ఎప్పటికప్పుడు మండల అధికారులకు నివేదిక సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈలు రాయల ప్రసాద్, సింధు, జి.కిరణ్, గిర్దావర్ ఎం. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభం



*తల్లాడ, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ఈ మేరకు రాహుల్‌గాంధీకి ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరుతూ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు రావుల గోపిగౌడ్, నారపోగు ప్రసాద్, పోస్టు కార్డు ఉద్యమాన్ని నపారంభించారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్టీసీ బస్ లారీ ఢీ 15 మందికి తీవ్ర గాయాలు



*వైరా రూరల్ సెప్టెంబర్ 01 ప్రభాత వార్త:*

వైరా మండలం స్టేజి పినపాక బ్రిడ్జి వద్ద ఎదురుగావస్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి మణుగూరు నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సు వైరా నుంచి తల్లాడవైపు ఎదురుగా వస్తున్న లారీని అతివేగంగా ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 15 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి దీంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ ప్రయాణికులను అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు దీంతో ప్రమాద రహదారిపై వాహనాలు నిలిచిపోవడంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు ప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్న వైరా ఏసిపి రహమాన్,సిఐ సాగర్, ఎస్సై పి రామారావు పరిశీలిం కేసు నమోదు చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న పొన్నెకల్లు బుగ్గ వాగు

*కామేపల్లి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*



మండలం పొన్నెకల్లు వద్ద బుగ్గవాగు సోమవారం ఉధృతంగా ప్రవ హిస్తోంది.భారీ వర్షానికి వాగు పొంగి పొర్లడంతో ఖమ్మం జిల్లా కొత్త లింగాల మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి.దీంతో ఎస్సై బి.సాయికుమా ర్ సారధ్యంలో పోలీసులు బుగ్గవాగు వద్ద ఎటువంటి ప్రమాదాలు చోటు చేసు కో కుండా బందోబస్తు నిర్వహిస్తున్నారు.వా హనదారులకు,ప్రజలకు ఇబ్బందులు కల గకుండా వాగు వద్ద బందోబస్తు నిర్వహి స్తున్నారు.ప్రయాణికులు వాగు దాటకుం డా బారికేడ్లు,గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుగా పెట్టారు.దీంతో ప్రయాణికులు మళ్లింపు మార్గంలో ప్రయాణాలు చేస్తు న్నారు.క లో లెవెల్ లో ఉన్న బుగ్గ వాగు వద్ద బ్రిడ్జి స్థానంలో హై లెవెల్ బిడ్జిని మంజూరు చేసి నిర్మించి ఇబ్బందు లను తొలగించాలని ప్రయాణికులు, ప్రజ లు, రైతులు, వాహనదారులు ముక్తకంఠం తో కోరుతున్నారు.

## మండల ప్రజలపై గణనాధుడి ఆశీస్సులు ఉండాలి

*కారేపల్లి సెప్టెంబర్1 ప్రభాతవార్త*

తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్,చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీవిఘ్నేశ్వరుని విగ్రహ మండపం వద్ద విగ్రహదాత కాంగ్రెస్



పార్టీ టౌన్ ప్రెసిడెంట్,గౌడ సంఘం మండల అధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు,మంగతాయి దంపతులు సోమవారం పూజలో పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడి పూజలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా పోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న వినాయక పూజల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారని అన్నారు. సింగరేణి గ్రామ ప్రజలపై గణనాధుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.ఈ పూజల్లో హోటల్ రాము యాదవ్ దంపతులు,పిల్లి వెంకటేశ్వర్లు, గంగరబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భవన నిర్మాణ సంఘం కార్మికులకు వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి కార్మికుల సంక్షేమం కోసమే ఆ నిధులు ఖర్చు చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్ సెక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం మొలకపాడు సెంటర్లో నారాయణ మేస్త్రి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కోశాధికారి జి.పద్మ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వంశీకృష్ణ మాట్లాడుతూ ... ప్రభుత్వం భవన నిర్మాణ రంగం కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులు వారికే అందించాలని భవన నిర్మాణ రంగంలో 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాల వాడకాన్ని అనుమతించారని మరోపక్క నిర్మాణాల్లో వాడే ముడి సరుకులు ధరలు పెరిగి సామాన్యుల ఇళ్ల నిర్మాణాలు తగ్గిపోయాయని ఫలితంగా కార్మికులకు చేతినిండా పని దొరక్క అడ్డాల వద్ద పనుల కోసం ఎదురుచూస్తున్న స్థితి ఉందని అన్నారు రాష్ట్ర వెల్ఫేర్ బోర్డులో 26 లక్షల 50 వేల మంది కార్మికుల పేర్లు నమోదు అయ్యాయని 15 లక్షల మంది కార్మికుల లైవ్లో ఉన్నారని ఆరువేల కోట్ల శేష వసులైతే కార్మికులకు ఇచ్చింది కేవలం 15 వేల కోట్లు మాత్రమే నని, రూ. 2554కోట్లు ఇతర పథకాలకు అక్రమంగా మళ్ళించారని అన్నారు. బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్ అడ్డాల సదుపాయాలు సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం లాంటి పథకాలు అమలు చేయాలని ఉన్న అందించడం లేదని అన్నారు. బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని ప్రమాదం మరణానికి 10 లక్షలు సహజ మరణానికి ఐదు లక్షల దాన సంస్కారాలకు రూ.50,000 ఇవ్వాలని కనీస పెన్షన్ ప్రతినెల తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని కేంద్రం చట్టంలోని స్కాలర్షిప్లు, ఇందిరమ్మ అడ్డాలు ఏర్పాటు చేయాలని 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు వెంటనే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రమేష్, సురేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు గురవుతున్న వరి పొలాలు..

**- బ్రిడ్జి నిర్మించండి రైతులు వేడుకోలు...**

సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :



వర్షాలు ప్రభావం వల్ల ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదల వల్ల మండల పరిధిలోని రామానగరం ఊరు ముందు నుంచి గంగారం వైపు వెళ్లే ప్రాంతం వద్ద వరద ఉధృతి రావడంతో కట్ట తెగిపోవడం వల్ల ప్రతిసారి వరి పొలాల మీద వరద వచ్చి ఇసుక మేట ఏసి లక్ష లాది రూపాయలు పంట నష్టపోతున్నావని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఎడతెరపు లేకుండా కురిసిన భారీ వర్షం వల్ల రామానగరం వద్ద కొత్త కట్ట సిద్ధారెడ్డి కాల్వ పై విపరీతమైన వరద వచ్చి రోడ్డుపై చెరటంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. అదేవిధంగా ప్రతి ఏట వర్షాకాలంలో కట్ట తెగిపోవడం వల్ల ఈ వరదంతా వరి పొలాల్లోకి చేరుకొని పొలాలు నీటితో నిండిపోయి ఇసుక మేట వేయటం తో లక్షల రూపాయలు విలువైన పంటలుకి నష్టం జరుగుతుందని ఈ విషయం సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, రైతులు, తాసిల్దారు పున్నం సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వర్షాలు వరదలు వల్ల పంట పొలాల్లోకి నీరు చేరి రైతులు పడుతున్న ఇబ్బందులను తాసిల్దారు పి.సత్యనారాయణ సోమవారం ఉదయం రామానగరం ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీలించటం జరిగింది. ఈ గ్రామం పక్కన కొత్తగా ఒక బ్రిడ్జి నిర్మిస్తే పంటపొలాలకి ఇబ్బందులు లేకుండా ఉంటుందని రైతులు తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, ఇక్కడ బ్రిడ్జి లేకపోవడం వల్ల రైతుల పంటలకు జరుగుతున్న నష్టాన్ని తాసిల్దార్ కు వివరించగా ఈ సమస్యను తాను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తాసిల్దార్ పున్నం సత్యనారాయణ వారికి తెలిపారు.

## వరద పెరగడంతో పోలీసులు అలర్ట్.!

**- బ్యారి గేట్లు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:





ఖమ్మం మున్నేరు వరద పెరుగుతున్ననేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు పలు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ సోమవారం ముందస్తు చర్యలు చేపట్టారు. కాల్వవోడ్డు మున్నేరు వద్దకు ఎవరు రాకుండా, స్థానిక ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పర్యవేక్షిస్తున్నారు దంసాలాపురం బోనకల్ రహదారిపై వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పాడటంతో అర్బన్ ఇన్స్పెక్టర్ బానుప్రకాష్ తాత్కాలికంగా బారిగేట్స్ ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.కామేపల్లి మండలం. పొన్నెకల్ వద్ద బుగ్గవాగు వంతెన పై రెండు అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహిస్తున్న నేపథ్యంలో పొన్నెకల్ కొత్తలింగాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసి కామేపల్లి ఎస్సై.. బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఎంసీడబ్ల్యూఏ ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు...

**- ఏరియా జనరల్ మేనేజర్ షాలేంరాజు చేతులమీదుగా అందజేత**

రుద్రంపూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఎంసీడబ్ల్యూఏ ఉద్యోగులకు సోమవారం నాటికి అర్హత కలిగిన వారికి కేడర్ స్కీమ్/ టైం బౌండ్ ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఏరియా లోని మొత్తం 35 మంది ఉద్యోగులు అర్హత కలిగి ఉన్నారు. వారిని జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు చేతులమీదుగా ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మార్చి/ సెప్టెంబర్ నెలలో కేడర్ స్కీం ప్రమోషన్లు అందజేస్తామని అందులో భాగంగా ఈరోజు అర్హత కలిగిన ఉద్యోగులకు ఉత్తర్వులు అందిస్తున్నమని, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో విధుల యందు నైపుణ్యాన్ని పెంచుకోవాలని, వారికి కేటాయించిన విధులను రక్షణతో చేసి కంపెనీ పురోభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే ఈరోజు ఉత్తర్వులు అందుకునే ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మరియు డివైపిఎం జి. హరీష్ , ఇతర విభాగాల అధిపతులు, ఆఫీస్ సిబ్బంది, మరియు ఉత్తర్వులు తీసుకొనుటకు వచ్చిన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## హరిజన కాలనీ నందు వినాయక పూజల్లో పాల్గొన్న ఎస్సై హరిత

కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



మండల పరిధిలోని లింగాల గ్రామంలో గల హరిజన కాలనీ నందు వినాయక పూజలో కల్లూరు ఎస్సై హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై హరితను హరిజన కాలనీలో మహిళలందరూ ఆప్యాయతగా ఆహ్వానించి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న హరిత స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, మద్దినేని లోకేశ్వరరావు, దేవరపల్లి శ్రీనివాసరావు, మునిగంటి బాబు, మట్టూరి వెంకటేశ్వరావు, మోహన్ రావు, దేవరపల్లి మంగపతి, మద్దినేని గోపాల్ రావు, మేకల సురేష్, తాళ్ల వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామారావు, వేపూరి సాంబశివరావు, మట్టూరి వెంకట్రావు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై రాజకీయ కుట్ర

**-రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని సీబీఐకి అప్పగించడం బీజేపీ, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్పగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి నడుచుకుంటున్నారన్నారు. సీబీఐ విచారణ పేరుతో కేసీఆర్, హరీష్ రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్, బీజేపీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాంప్రసాద్ హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రేవంత్ తప్పుడు ప్రచారం చేసి తెలంగాణ పేరు ప్రతిష్ఠల్ని మంటగల్పడమే కాక,ఈ అంశాన్ని సీబీఐ విచారణకు సిఫార్సు చేయడాన్ని తీళిళీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తిగా ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించే కుట్రలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు.

## హెచ్‌సీఏ లీగ్స్‌లో భద్రాచలం క్రీడాకారుల అద్భుత ప్రదర్శన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



హెచ్‌సీఏ (హెచ్‌సీఏ) హైదరాబాద్ క్రికెట్ లీగ్స్‌లో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు అండర్14 క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ యువ క్రీడాకారుల ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురు యువ ప్రతిభావంతులు పట్టణానికి చెందిన ప్రసన్న కుమార్ 75 బంతుల్లో 79 పరుగులు సాధించి జట్టు గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించాడు. అతని బ్యాటింగ్‌తో జట్టు భారీ స్కోర్ సాధించగలిగింది. మరొక క్రీడాకారుడు చంద్ర 8 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 32 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. అలాగే, ప్రేమ్ సింగ్ అనే మరో ఆటగాడు 6 ఓవర్లు వేసి 18 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి జట్టు విజయాన్ని సులభతరం చేశాడు. ఈ ముగ్గురు క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజను పలువురు అభినందించారు. ఈ యువ ప్రతిభావంతులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించండి

- నష్టపోయిన పేదలకు పరిహారం, పునరావాసం కల్పించాలి
- ధ్వంసమైన రోడ్లు, డ్రైన్ల పునర్నిర్మాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా
- వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిపిఐ ప్రతినిధు బృందం



కొత్తగూడెంసెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):

కొత్తగూడెం కార్పొరేషన్, పరిసర ప్రాంతాల్లో ముంపుకు గురైవుతున్న ప్రాంతాలను గుర్తించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అధికారులను కోరారు. భారీ వర్షాలతో ముంపుకుగురైన ఎస్ సి బి నగర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం సిపిఐ ప్రతినిధిబృందం పర్యటించింది. బాధిత ప్రజలను కలుసుకొని జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల సమాచారం ఇచ్చి ప్రభావిత ప్రాంతాలకు రప్పించి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భారీవర్షాలతో అంతర్గ రోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంబాలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వర్షాలు కొనసాగితే మరింత ప్రమాదం పరిస్థితులు నెలకొంటాయని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన నష్ట నివారణ చర్యలు చేపట్టాలని, పునర్నిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇండ్లు కోల్పోయిన పేదలకు నష్టపరిహారం, ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచివుందని తక్షణమే వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి నిధ్యం అందించాలని కోరారు. సమస్యను స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని దృష్టికి తీసుకెళ్లామని, అత్యవస నిధులు మంజూరు చేయించి ముంపుసమస్యని పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారన్నారు. పాతకొత్తగూడెం పెనుబల్లి బ్రిడ్జిని సందర్శించి ప్రమాదకర పరిస్థితులను పరిశీలించారు. కూనంనేని కృషితో పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఇటీవల రూ. 6.50కోట్లు సిఆర్ఆర్ మంజూరయ్యాయని, అక్టోబర్లో పనులు ప్రారంభం అవుతాయని, వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తయి పెనుబల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందన్నారు. ప్రతినిధిబృందం సాబీర్ పాషా వెంట నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సందెబోయిన శ్రీనివాస్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పెదవి, అంగిలి చీలిక గ్రహణ మొర్రికి ఉచిత శస్త్ర చికిత్స

- నేడు ప్రత్యేక నిర్ధారణ శిబిరం: డీఈఓ నాగలక్ష్మీ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



పెదవి, అంగిలి చీలికతో బాధపడుతున్న బాలబాలికలకు హైదరాబాద్‌లోని హబ్సిగూడ వద్ద ఉన్న ఏ వీ ఆర్ హాస్పిటల్ లో ఉచిత శస్త్ర చికిత్సలు అందించేందుకుగాను, నిర్ధారణ శిబిరాన్ని ఈ నెల 2వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని (తెలంగాణ స్కూల్) కొత్తగూడెం నందు నిర్వహించనున్నామని జిల్లా విద్యాధికారి నాగలక్ష్మితెలియజేశారు. ఈ కార్యక్రమం నేషనల్ హెల్త్ మిషన్, అబీమ్స్ స్మైల్ సంస్థల సహకారంతో నిర్వహించబడుతోంది. ఈ శస్త్ర చికిత్సలను ప్రసిద్ధ వైద్య నిపుణులు డాక్టర్ ఎ. విజయ్ కుమార్ చేపడుతున్నారు. ఇప్పటివరకు అనేక మంది పిల్లలకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి, వారి భవిష్యత్తుకు కొత్త వెలుగుని అందించారు. చికిత్సకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి, నమోదు కోసం 98488 35583 నంబర్ ను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ శస్త్రచికిత్సల ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలకు ఊరటనిచ్చే విధంగా జిల్లా విద్యా శాఖ, ఏవీఆర్ హాస్పిటల్ కృషి చేస్తున్నాయని జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మి అన్నారు. ఈశిభిరాన్ని సద్వినియోగపరచుకొని, పెదవి, మలియు అంగిలి చీలికతో బాధపడుతున్న 18సం. లోపు బాలబాలికలు ఉచితంగా శస్త్ర చికిత్సలను పొందవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె.సైదులు పర్యవేక్షిస్తారని తెలియజేశారు.



# డ్రైనేజీ ఆక్రమించి అక్రమ కట్టడాల వలన నడిరోడ్డుపై వర్షపు నీరు నిల్వ

- ప్రయాణికుల భద్రతను గాలికి వదిలేసిన అధికారులు
- డ్రైనేజీ ఆక్రమించి భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు
- విద్యానగర్ ప్రధాన రహదారిని సందర్శించిన సిపిఎం బృందం



చుంచుపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



చెరువుని తలపించే విధంగా విద్యానగర్ ప్రధాన రహదారి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుని తలపించే విధంగా మారిన విద్యానగర్ ప్రధాన రహదారిని సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చింతలచెరువు నుండి వస్తున్న వరద, అలాగే వర్షపు నీరు రామవరం గోధుమ వాగులో కలవకుండా డ్రైనేజీలు ఆక్రమించి బిల్డింగులు నిర్మించడం వలన నడిరోడ్డు మీద నీళ్లు ఆగుతున్నాయని ఆయన అన్నారు. దీనివలన ప్రయాణికులు చుట్టుపక్కల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పంచాయతీ అధికారులు పరిశీలన చేయకుండా అనుమతులు ఇవ్వడం వలన డ్రైనేజీలు కూడా ఆక్రమించి బిల్డింగులు నిర్మించారని దీనివలన గోధుమ వాగులో కలవాల్సిన నీరు నడి రోడ్డుపై నిల్వ ఉంటుందని ఆయన తెలియజేశారు. ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడిచి నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు కడుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే డ్రైనేజీలను సైతం ఆక్రమించి ఇల్లు కడుతున్నారని దీనివలన స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. డ్రైనేజీలు నిండిపోయి రోడ్డుమీద నుండి నీళ్లు ఇళ్లలోకి కూడా చేరడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంచాయతీ అధికారి స్పందించి డ్రైనేజీలపై నిర్మించిన బిల్డింగ్లను తొలగించాలని డ్రైనేజీలు నిర్మించి రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ సీనియర్ నాయకులు కె హెచ్ ప్రసాద్ ఎం.ఎస్ ప్రకాష్ టౌన్ కమిటీ సభ్యులు మంద నాగకృష్ణ ప్రమోద్ సతీష్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద, వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించండి

- నష్ట నివారణపై చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి
- పారిశుద్ధంపై ప్రేత్యేక ద్రుష్టి సారించాలి

భారీ వర్షాలతో జరిగిన నష్టంపై క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టండి

- దెబ్బతిన్న కల్వర్టులు, వంతెనలు, రోడ్లు, విద్యుత్ లైన్ల పునర్నిర్మాణం తక్షణమే ప్రారంభించాలి
- దెబ్బతిన్న పేదల ఇండ్ల లెక్కతేల్చి పరిహారం అందేలా అధికారులు చొరవ తీసుకోవాలి
- నిర్వాసితులుగా మారిన కుటుంబాలకు సకల సౌకర్యాలతో పునరావాసం
- ఏర్పాటుకు చర్యలు చేపట్టండి ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదు
- ప్రభుత్వ అధికారులను హైదరాబాద్ నుంచి ఫోన్లో ఆదేశించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



భారీ వర్షాలు, వరదల ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని ప్రభుత్వ శాఖల అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. హైదరాబాద్ ఉన్న సోమవారం మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతి, పోలిసు, రెవెన్యూ తదితర జిల్లా, డివిజన్ అధికారులను ఆదేశించారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పలు గ్రామాలు, బస్తీల్లోని అంతర్గత రహదారులు దెబ్బ తిన్నాయని తక్షణమే పునర్నిర్మాణం చేపట్టి పరిస్థితిని చక్కదిద్దాలని, దిబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంబాలు ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్దరించాలని సూచించారు. పారిశుద్ధంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని, ప్రత్యేక డ్రైవులు చేపట్టి ప్రజలు జబ్బులబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అవసరైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్స అందించాలని ఇండ్లు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు కృషిచేస్తానని, ప్రభుత్వం ద్వారా పరిహారం చెల్లించేవిధంగా అదేవిధంగా పంటల నష్టంపై సర్వే చేపట్టి నష్ట అంచనాను ప్రభుత్వానికి నివేదించడం ద్వారా బాధితుల్ని పరిహారం అందేవిధంగా చొరవ తీసుకోవాలని సూచించారు. నిర్వాసితులుగా మరిన్ని కుటుంబాలని తక్షణమే పునరావాసి కేంద్రాలు ఏర్పాటు చేసి సకలసౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# విద్యార్థులకు ఆటలు పోటీలు

- ఆటల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం

- విద్యాశాఖ మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాతవార్త):**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జిఎఫ్)ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి మండల స్థాయి ఆటలు పోటీలను మండలంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల్లో సోమవారం ప్రారంభించారు. ఆటలు పోటీలు కార్యక్రమంలో విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్. పాటలు పోటీల కార్యనిర్వహణ కమిటీలోని ఉపాధ్యాయులతో కలిసి రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేద్కర్,హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు అలంకరించి.జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు.క్రీడా పోటీల సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆటల వల్ల ఆత్మవిశ్వాసం,మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతోందన్నారు.విద్యార్థులకు అండర్ 14,అండర్ 17 విభాగాల్లో ఖోఖో,కబడ్డీ,వాలీబాల్,లాంగ్ జంప్,హైజంప్ మొదలైన ఆటల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ అన్నపురెడ్డిపల్లి మండల సెక్రటరీ కృష్ణారావు,కో కన్వీనర్లు ఆంగోత్ వెంకటేశ్వర రావు,బాలరాజు,భాస్కర్ రావు, గుత్తెన శంకర, శారద, జయరాం, శ్రీనివాసరావు, వెంకటమ్మ, జనుపయ్య పాల్గొన్నారు.








# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి...

- ఇస్రో శాస్త్రవేత్త జక్కుల సాయి కుమార్

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాతవార్త):**




అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల్లో సైన్స్ లేబరటరీని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో శ్రీహరికోట) సీనియర్ శాస్త్రవేత్త జక్కుల సాయికుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయికుమార్ ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఇస్రో శాస్త్రవేత్త మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన దృక్పథాన్ని అలవరుచుకొని.శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండల విద్యాధికారి ఉండేటి ఆనంద



కుమార్ మాట్లాడుతూ పాఠశాలలోని ప్రయోగశాలను చక్కగా ఉపయోగించుకోవాలని విద్యార్థులతో అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ లోఎర్రగుంట పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇస్రోను సందర్శించిన అనుభూతిని విద్యార్థులకు గుర్తు చేశారు. ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమ లో సైన్స్ ఉపాధ్యాయులు వసంత, ప్రమీలరాణి ,ప్రసాద్, సునందరెడ్డి, సుశీల, రాజ్యలక్ష్మి, బాబూరావు, వెంకటేశ్వర రావు, మీరాసాహెబ్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణాన్ని నిరాకరించిన గ్రామస్తులు

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 01(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండలం, రాజపురం గ్రామంలో ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణం చేపడుతుండటంతో గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోనీ ఇళ్ళు సమీపంలో సెల్ టవర్ నిర్మిస్తే ...టవర్ వల్ల వెలువడే రేడియేషన్తో గ్రామంలో చిన్నపిల్లలకు, వృద్ధులుకు,గ్రామ ప్రజలకు,పక్షులకు అనేక రకాల అనారోగ్య సమస్యలు సంభవించే అవకాశం వుందని. సెల్ టవర్ నిర్మాణ పనులను తక్షణమే



ఆపివేసి. గ్రామ శివారు ప్రాంతంలో ఎక్కడైనా నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల అభిప్రాయాన్ని నిరాకరించిన పక్షంలో కలెక్టర్,సంబధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని అవేదన వ్యక్తం చేశారు.

# రెండో రోజు కూడా కొనసాగిన దివ్యాంగుల నిర్ధారణ శిబిరం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త):**

అలింకో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మూడు గత నెల 30వ తేదీన, ఈ నెల 1, 2 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న దివ్యాంగ బాలల నిర్ధారణ శిబిరం రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనందఖని, కొత్తగూడెం (తెలంగాణ స్కూల్)లో నిర్వహిస్తున్నామని జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్, ఎస్ కే సైదులు అన్నారు. ఈ శిబిరంలో షెడ్యూల్ ప్రకారం, 7మండలాలకు (ఆళ్లపల్లి, అశ్వారావుపేట, భద్రాచలం, దమ్ముపేట, గుండాల, టేకులపల్లి, ఎల్లందు) సంబంధించిన దివ్యాంగ పిల్లలు ఈరోజు శిబిరంలో హాజరైనారని, వీరికి అలింకో డాక్టర్ల చేత పరీక్షలు నిర్వహించి వారికి అర్హత కలిగిన పరికరాలను, ఉపకరణాలను ఆన్లైన్లో నమోదు చేయనైనదని అన్నారు. మంగళవారంమూడో రోజు కూడా ఈ శిబిరం నిర్వహిస్తామని దివ్యాంగ పిల్లలకు సద్వినియోగం అయ్యేలా



ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడాక్టర్స్ ప్రియవర్మ, వికాస్ వర్మ, ప్రధానోపాధ్యాయులు, మంగీలాల్, ఉపాధ్యాయులు సురేష్ కుమార్, శ్యామల,కళ్యాణి, సమ్మిళిత విద్యా రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, సంతోష్ కుమార్, కనకదుర్గ, సుమలత, జానకి, టెక్నికల్ పర్సన్ మోహన్ పాల్గొన్నారు.




# వినాయక మండపంలో అన్నదానం...

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త):**



శ్రీనగర్ ఇందిరానగర్, అశోక్ నగర్ లలో వినాయక మండపాల వద్ద శ్రీనగర్ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు కొల్లు పద్మ, గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్య అతిథిలుగా విచ్చేసి అన్న ప్రసాదం ప్రారంభించి మాట్లాడుతూ.... అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది అని ఈ నవరాత్రులు ఆ బొజ్జ గణపయ్య ని ఎంతో నిష్ఠగా పూజించి నిమజ్జనం అనేది శోభాయమానంగా చేయాలి అందరూ కూడా అన్నీ గణేష్ విగ్రహాలను 6 వ తారీఖున సాయంత్రం 5 గంటలకు ప్రకాశం స్టేడియంకి చేరుకోవాలని అక్కడ నుండి అందరం కలిసి సూపర్ బజార్ వరకు అంగరంగ వైభవంగా శోభాయమానంగా వెళ్లి అక్కడ స్టేజి ఉంటుంది అక్కడ ఉత్సవ కమిటీ తరపున గణేష్ నికి పూలమాలలు సమర్పించి ఆ గౌరమ్మ తనయుడు ని ఘనంగా గంగమ్మ ఒడిలోకి సాగనంపుదాము అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్,కమిటీ సభ్యులు నాగశ్రీ, రమాదేవి, పద్మావతి,శారద, శ్రవంతి, సుజాత, శోభారాణి, కళ్యాణి, వెంకటలక్ష్మి, రాజమ్మ, కళ్యాణి, రవికుమార్, భాస్కర్, నాగేశ్వరరావు, రఘు, సురేష్ పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# వర్షాలకు పంట, ఇండ్లు నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**ములకలపల్లి, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :**

ములకలపల్లి మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రైతులు పంటలు నష్టపోయాయని, కొన్ని చోట్ల ప్రజల ఇండ్లు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో పంటలు, ఇండ్లు నష్టపోయిన ప్రాంతాలను సీపీఎం నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షానికి మండలంలోని తెల్లవాగు చెరువుకు వచ్చిన వరద వల్ల కొమ్ముగూడెంలో ఇండ్లు వరద ముంపునకు గురయ్యాయని, చెరువు ఆయకట్టు పరిధిలోని వరిపొలాలు నీటమునిగి ఇసుక మేటలు వేశాయని దీంతో పూర్తిగా పంటనష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూసుగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ సైతం ధ్వంసమైందని, మాదారంలో ఎర్ర చెరువుకు గండిపడి చెరువు కింది భాగంలో ఉన్న పొలాలు ఇసుక మేటలు వేసి ధ్వంసమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, మండల నాయకులు ఊకంటి రవికుమార్, మాలోతు రావూజా, సోయం కృష్ణ, గుగులోత్ హేమాని, కుంజా భాస్కర్, భూక్యా సామిని, భూక్యా సీతారాములు, వినోద్కుమార్, సత్యం, రవికుమార్ పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు

**- చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు**

**- ఎస్సై పొదిల వెంకన్న**

బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని



కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ పొదిల వెంకన్న కోరారు.

# ప్రజావాణి అధికారుల వద్ద ఆందోళనకు దిగిన భార్యాభర్తలు

**- రెండు గంటలపాటు ధర్నా..**

**- సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ హామీ**

బోనకల్ ప్రభాతవార్త:



తమ సమస్యను పరిష్కరించాలని రెండుసార్లు ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవటంతో భార్యాభర్తలు సోమవారం ప్రజావాణిలో అధికారుల ముందు ధర్నాకు దిగిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన రైతు దంపతులు మండేపూడి బ్రహ్మం, రాణి తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్, ప్రభాత వార్త : మండల పరిధిలోని చొప్పకట్లపాలెం నుంచి చింతకాని మండలం నాగులవంచ వరకు బిటి రోడ్డు నిర్మాణం జరుగుతుంది. ఈ బీటీ రోడ్డు పోలంపల్లి మైనర్ మీదుగా వెళుతుంది. చొప్పకట్లపాలెం నుంచి దిగు ప్రాంతంగా ఉన్న నాగలవంచ వైపు కాలువ మీదుగా వర్షపు నీరు, వరద నీరు పోయే విధంగా గతంలో ఉండేది. అయితే బీటీ రోడ్డు నిర్మాణం చేసే సమయంలో పిఆర్ అధికారులు, సదర్ కాంట్రాక్టర్ వరద నీరు, వర్షపునీరు నాగులవంచ వైపు దిగువ ప్రాంతానికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోకుండా రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. దీంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వారి పొలంలో వరద నీరు, వర్షపు నీరు చేరింది. దీంతో పంట పొలం దెబ్బతిన్నది. ఈ విషయాన్ని తాము ప్రజావాణిలో రెండు సర్లు ఫిర్యాదు చేశామని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. మరో మార్గం లేకనే ప్రజావాణి అధికారుల ముందు ఆందోళనకు దిగినట్టు వారు తెలిపారు. తమ సమస్య పరిష్కారం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని వారు స్పష్టం చేసి అక్కడే కూర్చున్నారు. దాదాపు రెండు గంటలపాటు ఆందోళన చేశారు. చివరకు తహసిల్దార్ మద్దెల రమాదేవి స్పందించారు. చింతకాని మండల పి ఆర్ డి ఈ, ఏ ఈ లతో ఫోన్లో మాట్లాడారు. ప్రజావాణి లోనే ఉన్న బోనకల్ నీరుపాదులు శాఖ ఏఈ తో కూడా మాట్లాడారు. మంగళవారం ఉదయం కల్లా తహసిల్దార్ కార్యాలయానికి రావాలని, అందరం కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. దీంతో పి ఆర్ డి, బోనకల్ నీటిపారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించేందుకు అంగీకరించారు. ఆ తర్వాత సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తహసిల్దార్ ఆందోళనకారులకు హామీ ఇచ్చింది. దీంతో భార్యాభర్తలు తమ ఆందోళన విరమించారు. వారి వెంట బ్రహ్మం సోదరుడు కుమారుడు మండెపూడి శ్రీనివాస్ రావు ఉన్నారు.

# కార్యకర్తల కష్టాల్లో అండగా నిలిచిన బీఆర్ఎస్ గ్రామశాఖ

**- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత**

**- కార్యకర్తలే పార్టీకి బలమైన వెన్నెముక**

**- బీఆర్ఎస్ నాయకులు**

ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 1:





బాణాపురం బీఆర్ఎస్ గ్రామశాఖ మానవతా విలువలను చాటుకుని, కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలిచింది. ఇటీవల వివిధ కారణాలతో మరణించిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు గ్రామశాఖ తరఫున ఆర్థిక సహాయాన్ని అందజేయడం ద్వారా పార్టీ పట్ల కార్యకర్తల విశ్వాసాన్ని మరింత బలపరిచింది. కార్యకర్తలే పార్టీ శక్తి కార్యకర్తలే పార్టీకి బలమైన వెన్నెముక అని పేర్కొన్న బీఆర్ఎస్ నాయకులు,"కష్టసమయంలో సహాయం చేయడం పార్టీ కర్తవ్యం" అన్నారు. పార్టీ స్థాయిని పెంచినది నాయకత్వం కాదని, కార్యకర్తల శ్రమేనని వారు స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు గుణపాఠం కార్యకర్తల కష్టాలను పట్టించుకోని ఇతర పార్టీలతో పోలిస్తే బీఆర్ఎస్ గ్రామశాఖ చూపించిన ఈ మానవతా ధోరణి అందరికీ గుణపాఠమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. కృతజ్ఞతలు తెలిపిన కుటుంబాలు ఆపదలో అండగా నిలిచిన గ్రామశాఖకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సహాయం తమకు పెద్ద ఆత్మస్థైర్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చ సీతారామయ్య నెల్లూరు హనుమంతరావు, మరికంటి రాంబాబు, దేవరకొండ సత్తిబాబు, పోట్ల బాబు, కర్నే వెంకటేశ్వర్లు, బెల్లంకొండ నరసింహారావు, మరికంటి పిచ్చయ్య, గుండు సత్యనారాయణ, బెందు బిక్షం, శ్రీను, ముదుసు రవి, మరికంటి వీరస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం...

**- విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు పంపిణీ చేసిన వైనం..**

చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 1 :

విద్యార్థులకు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యమని ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు పేర్కొన్నారు మండల పరిధిలోని ప్రొద్దుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న 105 మంది విద్యార్థులకు టై, బెల్ట్ ఐడి కార్డులను చేతన ఫౌండేషన్, పాఠశాల సిబ్బంది సంయుక్తంగా ఆర్థిక



భారాన్ని భరించి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా సోమవారం అందజేశారు ఈ సందర్భంలో ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు క్రమశిక్షణ అత్యంత ఆవశ్యకమని విద్యార్థులు క్రమశిక్షణకు కృషి చేయాలన్నారు అన్ని రకాల సదుపాయాలను ఉపయోగించుకొని అందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరరు ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ విద్యార్థులకి కావలసిన షూస్ ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు .. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామారావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎస్ విధానం రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలి

**- ఉపాధ్యాయ సంఘాలు**

బోనకల్, ప్రభాతవార్త :



పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయటం జరిగింది. ఈ సందర్భంగా టియస్ యుటియఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు నెపం నెట్టి ఉపాధ్యాయ ఉద్యోగుల, పెన్షన్ హక్కును కాలరాస్తునాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా సిపియస్ విధానం రద్దు చేసి ఓపియస్ విధానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే 2003 డియస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు రత్నాకర్, టిపిటిఎఫ్ నాయకులు యాకోబ్ పాషా, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాల్ రావు, మండల కోశాధికారి జల్లా కోటయ్య, మండల కార్యదర్శులు పి .నరసింహారావు, కే నిర్మల, కే .సురేష్, సీనియర్ నాయకులు కె.లక్ష్మణరావు, కే. సురేష్, బానోత్ .రమేష్, ఎం. లవకుశ, శ్రీలక్ష్మి, పద్మావతి, విపుల, సుధా ప్రీతి, శ్రావణి, పావని, నాగశ్రీ, కేశవరావు, శ్రీనివాస్, పిఆర్టియు నాయకులు సీతారామస్వామి, ఆర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతులను ఆదుకోవాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి**

బోనకల్, ప్రభాతవార్త :

భారీవర్షాలకు పంటలు దెబ్బ తిన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహ రావు డిమాండ్ చేశారు. బ్రాహ్మణ పల్లిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తో కలిసి సోమవారం పశీలించారు. ఈ సందర్భంగా పారుపల్లి నరసింహ రావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంట పొలాలను వరదలు ముంచెత్తాయని, పంటలు నీట మునగడంతో పాటు ఇసుక మేటలు వేశాయన్నారు. పంట పొలాలను పరిశీలిస్తే తిరిగి సేద్యంకు పనికి రాకుండా అయ్యాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాలను అంచన వేసి, బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎకరానికి రూ.30 వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, ఏలూరి రమేష్, గుడిద నాగేశ్వరావు, వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి చేనులను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -ఐటిడిఏ ముందు న్యూడెమోక్రసీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :





చర్ల, దుమ్ముగూడెం మరియు ఇతర ప్రాంతాలలో చేతికొచ్చిన పత్తి చేను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయాలని, ఆదివాసీ మహిళలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, సాగు చేసుకుంటున్న భూములకి పట్టాలు ఇవ్వాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ పిఓ ముందు ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన పంటతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి ఐటీడీఏ పీవో రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వరరావు,భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్‌లు మాట్లాడుతూ... చర్ల, దుమ్ముగూడెం ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు సుమారు 30 సంవత్సరాలుగా గడ్డోరుగట్టు,మామిడిగూడెం లాంటి ప్రాంతాలలో వందలాది ఎకరాలలో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటున్నాయని, అట్టి భూములపై ఇప్పుడు వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి అనుకూలంగా వ్యవహరించడం లేదని,ఆదివాసీలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి చెప్పకుండా వాళ్ల పంటలను ధ్వంసం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఫారెస్ట్ అధికార కండ్ల ముందే ఆదివాసీలు అట్టి భూములలో సాగు చేసుకుంటున్నారనీ అకస్మాత్తుగా ఫారెస్ట్ అధికారులు రాత్రికి రాత్రి పంట చేనులను ధ్వంసం చేసి చేతికొచ్చిన పంటని భూస్థాపితం చేశారని దీనితో అప్పులు తెచ్చి, ఆలు పుస్తెలు తాకట్టు పెట్టి పంట పెట్టుబడి పెట్టిన రైతులకు చావు తప్ప వేరే ఆధారం లేదని వారు అన్నారు.ఈ మధ్యకాలంలో కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు భూమిని పంపకం చేసుకోవాలని మేము చెప్పిన పంట వేయాలని జాతి వివక్షత తో వ్యవహరిస్తూ ఆదివాసులను కించపరుస్తున్న ఫారెస్ట్ అధికారులని విధుల నుండి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అటవీ హక్కుల చట్టం 1/70 యాక్ట్ పిసా యాక్టు లాంటి చట్టాలు ఉన్న పేరుకు మాత్రమే వాటిని పెట్టి ఫారెస్ట్ అధికారులు ఏజెన్సీలలో పెత్తనం చాలా ఇస్తున్నారని వారన్నారు. ఆదివాసులను అక్రమంగా వేధిస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం కోసం ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే పంటలను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులపై జాతి వివక్షతో వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులపై మహిళలపై కేసులను పెట్టిన ఫారెస్ట్ అధికారులపై కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన పిఓ మాట్లాడుతూ గురువారం చర్చలు జరుపుదామని సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ నాయకులు సూర్యకాంతం,కొండపనేని సత్యనారాయణ,కాక చంద్రయ్య, మట్ట నరసింహారావు, కుంజ జోగారావు, మీడియం భద్రయ్య, సోడి రమణ, పొంది కమల, కనితి జయమ్మ, మడకం సుక్కమ్మ, సున్నం ఆదిలక్ష్మి, మీడియం రాధా, పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై పోరాడతాం

సారపాక, ప్రభాతవార్త :



భద్రాచలం నందు గత అనేక సంవత్సరాలుగా టీఎన్‌టీయూసీ కార్మిక సంఘానికి అనుబంధంగా పనిచేస్తున్న ఐటీసీ పీఎస్‌పీడీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఏ/28 నూతన కార్యవర్గాన్ని ప్రకటించింది. అధ్యక్షులుగా ఏ నరేంద్ర ప్రధాన కార్యదర్శిగా కొల్లు శ్రీనివాస్ తో పాటు 19 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘ అధ్యక్షులు కనక మేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, గుర్తింపు సంఘ కార్యవర్గ సభ్యుల సమక్షంలో యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మిక సమస్యలపై తాము పోరాడతామని మంచి వేతన ఒప్పందం కొరకు తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘ అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ మాట్లాడుతూ .. పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా మంచి వేతన ఒప్పందాన్ని అందజేసే బాధ్యత తమ పైన ఉందని కార్మికుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి వేతన ఒప్పందం చేస్తామని తెలియజేశారు.

# యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా సాయి

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ గా గుండె సాయి ముదిరాజ్ ఎంపికయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల నియామకంలో భాగంగా బూర్గంపహాడ్ గ్రామానికి చెందిన సాయికి నియోజకవర్గం బాధ్యతలు అప్పగించడంతో సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించిన కాంగ్రెస్ అధిష్టానానికి , యువజన కాంగ్రెస్ నాయకత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెక్కిడిశివ చరణ్ రెడ్డికి, ఉమ్మడి జిల్లా మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు, పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి సోషల్ మీడియాలో యువజన విభాగం బలోపేతానికి నియోజకవర్గ వ్యాప్తంగా మండల సోషల్ మీడియా యువజన కోఆర్డినేటర్ల సమన్వయంతో ముందుకెళ్తాను అని అన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని మారుమూల గ్రామాల ప్రజలలోకి చేరువయ్యేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# గిరిజన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

## -సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ

భద్రాచలం, ప్రభాతవార్త :



ఏజెన్సీ ఏరియా పరిధిలో భూములు మరియు పంటలు సాగు చేసుకుంటున్న గిరిజనులు మరియు గిరిజన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించి వారికి సత్వరమే న్యాయం జరిగేలా కృషి చేస్తానని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు గిరిజనుల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ కార్యాలయం లోనీ తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను మరియు రికార్డులను పరిశీలించి తప్పనిసరిగా దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరిస్తానని ఆయన అన్నారు. మణుగూరు మండలంకు చెందిన దుర్గ చిక్కుడు గుంట గ్రామానికి భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని, పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన ఉషారాణి పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, రామానుజవరం గ్రామానికి చెందిన నరసయ్య తన పొలం చుట్టూ కంచి వేశారని హద్దులు కొలిచి తన పొలం తనకు ఇప్పించుట కొరకు, కర్నే బాబురావు మణుగూరు ఓపెన్ కాస్ట్ లో తన భూమి తీసుకున్నారని తనకు తగిన న్యాయం చేయుట కొరకు, అశ్వాపురం మండలం చెందిన వీరయ్య తన భూమికి కొత్త పట్టేదార్ పాస్ పుస్తకం ఇప్పించుట కొరకు, చర్ల మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన కనుమూరి తులసిదేవి తన భూమికి కొత్త పట్టేదారు పాసుపుస్తకం ఇప్పించుట కొరకు, భద్రాచలం మండలం చెందిన గార్లపాటి శాంతారావు తన తల్లిదండ్రులు భూమిని సాగు చేయనివ్వకుండా తనపై కేసులు పెడుతున్నారని తనకు తన భూమి ఇప్పించుట కొరకు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో రాజేంద్రనాథ్ మరియు దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.




# గోదావరి వరదల వలన ఉపాధి కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి

## -సిపిఎం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవోకు వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

గోదావరి వరదల కారణంగా ఉపాధి కోల్పోతున్న మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో కు వినతి పత్రం అందించడం జరిగింది. భద్రాచలం పట్టణం కంబాలపాడు ప్రాంతంలో నివాసం ఉంటున్న మత్స్యకారులు చేపల వేటే జీవనాధారంగా జీవిస్తున్నారని గత మూడు నెలలుగా గోదావరి వరదలు కారణంగా చేపల వేట సాధ్యం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు. మత్స్యకారుల కుటుంబాలలోని మగవారు చేపల వేటకు వెళ్లిన మహిళలు గోదారి ఒడ్డున చిన్న చిన్న షాపులు పెట్టుకొని కొబ్బరికాయలు హారతి దీపాలు ఇతర పూజా సామాగ్రి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా గోదావరి వరదలు రావడంతో గోదావరి ఒడ్డున చిరు వ్యాపారం చేసుకుంటున్న మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి షాపులు ముంపు గురవుతూ ఉండడంతో తరచూ షాపులను ఒడ్డుకు తీసుకొని వెళ్లి వరదలు తగ్గిన తర్వాత తిరిగి షాపులు వడ్డు క్రింద పెట్టుకొని అమ్ముకోవడం జరుగుతుందని, వరదలు రావడంతో వ్యాపారాలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకపక్క చేపల వేట లేక, మరోపక్క,వ్యాపారాలు నడవక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, మత్స్యకారుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మత్స్యకారుల కుటుంబాలు శ్రీను, రమణ, గంగా, స్వరూప, సుధా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేయాలి

## - ఓపీఎస్‌ను పునరుద్దరణ చేయాలి.. ఏటీప

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఏజీహెచ్‌ఎస్ ఆర్లగూడెం, ఏజీహెచ్‌ఎస్ మంగువాయి బాడవ పాఠశాలల నందు పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఏటిప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సీపీఎస్‌ను రద్దు చేయాలని, రాజకీయ నాయకులు 5ఏండ్లు పని చేస్తే ఒకటి, రెండు, మూడు, నాలగు పెన్షన్ ఇస్తున్నారని, 30 సంవత్సరాల పైబడి పని చేసిన ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం దారుణమని,ఓ పి ఎస్ అమల్లోకి వచ్చిన నాటి నుండి ఉద్యోగుల భద్రత అగమ్య గోచరంగా మారిందని, ఓపిఎస్ ఉద్యోగస్తులు మరణిస్తే వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆరోపించారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిప జిల్లా ఉపాధ్యక్షులు తోలెం వెంకటేశ్వర్లు,ప్రేమ్ కుమార్, వీరమ్మ,హెచ్.ఎం.పాయం పార్వతి, ఎం.శ్రీనివాసరావు,రమేష్, ఆపక పార్వతి, రాజేశ్వరి, కృష్ణకుమారి, భాస్కర్, నాగేశ్వరరావు, రవి, సంగీత, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ. ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి. సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మహిళల అభ్యున్నతికి ప్రణాళికా బద్ధంగా చర్యలు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
## - నిర్దేశిత లక్ష్యం మేరకు ఓపెన్ స్కూల్లో మహిళలను జాయిన్ చేయాలి
## - పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఎంపిక చేయాలి
## - ఇందిరా మహిళా శక్తిపై సంబంధిత అధికారులతో సమీక్ష



**ఖమ్మం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

మహిళల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరా మహిళా శక్తిపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, కొత్త స్వశక్తి సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ రుణాలు, ఏకరూప దుస్తుల కుట్టు పనులు, ఎర్రుపాలెం, కల్లూరులో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు, పెట్రోల్ బంక్ ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షిస్తూ పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. అక్షరాస్యత పెంచే దిశగా పదవ తరగతి ఉత్తీర్ణత సాధించని మహిళలను గుర్తించి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లో నమోదు చేయాలని ఏపీఎం వారిగా లక్ష్యాలు కేటాయించడం జరిగిందని, రాబోయే సమావేశం నాటికి లక్ష్యాలు చేరుకోని ఏపిఎం లపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో సమావేశం నిర్వహించుకుని ప్రణాళిక ప్రకారం అడ్మిషన్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సమాఖ్య సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అర్బన్ ప్రాంతాల్లో అనువైన స్థలాలను ఎంపిక చేయాలని అన్నారు. సత్తుపల్లి పట్టణంలో ఎంపిక చేసిన స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు పనులు ప్రారంభం కావాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యం ప్రకారం నూతన స్వశక్తి మహిళా సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎస్.హెచ్.జి. లో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల రుణాల చెల్లింపు సకాలంలో జరిగేలా చూడాలని, ఎన్.పి.ఏ. రికవరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, డిపిఎం, ఏపిఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్ నగర్ లో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో సోమవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ట్రస్ట్ చైర్మన్ చేరుకుపల్లి బాలు, డివిజన్ కార్పొరేటర్ గజ్జెల లక్ష్మీ వెంకన్న, పత్తికొండ శ్రీను హాజరయ్యి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. వితరణ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్. ప్రవళిక, ప్రమీల, అఖిల, సిహెచ్. పెద్దులు, ధర్మేందర్, భద్రం, శ్రీను, సిహెచ్. సాయి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్ లో పోలీస్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకు న్నఅన్నదాన కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. ముందుగా పోలీస్ కుటుంబాలు ఏర్పాటు చేసుకున్న గణేష్ మండపంలోని స్వామి వారని దర్శించిన పోలీస్ అధికారులు పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ పోలీసు సిబ్బందికి, పోలీస్ కుటుంబాలకు భోజనాలు వడ్డించారు. కార్యక్రమంలో అడిషనల్ ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, టౌన్ ఏసీపీ రమణమూర్తి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఎస్బి ఏసీపీ మహేష్, ఏఆర్ ఏసిపీ సుశీల్ సింగ్, సిఐ లు రాజిరెడ్డి, కరుణాకర్, రామకృష్ణ, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.



# 19వ డివిజన్లోని సాయి నగర్, సిద్ధార్థ నగర్ పరిసర ప్రాంతాలు పర్యవేక్షించిన కార్పొరేటర్

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ , ఏ ఈ యాకుబ్ నాయక్ పర్యవేక్షించి భారీ వర్షాల కారణంగా నిలవ ఉన్న నీటిని అక్కడ నివసిస్తున్న ప్రజలు శానిటరీ వర్కర్స్ సాయంతో కచ్చా కాలువలు కొట్టించి నీటిని . బయటకు పంపించడం జరిగినది. .అలాగే డివిజన్లో సిసి రోడ్ల గురించి కార్పొరేటర్ ఏఈ కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ యాకుబ్ నాయక్, ఇన్స్పెక్టర్ శంకర్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్యామ్, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనంకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలి

## - ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**



వినాయకుడి నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు చేయడం జరిగింది ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మున్నేరు ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ క్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శోభాయాత్ర జరగనున్న ప్రధాన రూట్లను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా శోభాయాత్ర రూట్లలో ఎక్కడైనా చెట్ల కొమ్మలు, విద్యుత్ లైన్లు లేదా ఇతర అడ్డంకులు ఉంటే వాటి వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. శోభాయాత్రలో పాల్గొనే విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ఉన్న మాన్‌హోల్‌లు, డ్రెయిన్ సురక్షితంగా మూసి ఉంచాలని సూచించారు. తద్వారా శోభాయాత్రలో పాల్గొనే భక్తులు, వాహనాలు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, అత్యవసర సహాయక బృందాల అందుబాటు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

# ఘోష్ కమిటీ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును అబాసుపాలు చేస్తున్నారు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 ః





కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్‌కమిటీ ఇచ్చిన నివేధికను వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్‌పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా మణుగూరు పట్టణంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్‌వరకు భారీబైక్ ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంపై ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన చేపట్టినట్లు తెలిపారు. కోటి ఎకరాలకు నీరందించే కళేశ్వరంపై ఘోష్‌కమీషన్ వేసి ప్రాజెక్టు ఉన్నతిని అబాసులపాలు చేస్తున్నారని కాంతారావు ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రత్యేక్షంగా ఎదుర్కొనలేక కాంగ్రెస్‌చేస్తున్న రాజకీయ కుట్రగా ఘోష్‌కమీషన్‌ను కాంతారావు అభివర్ణించారు. ఎస్‌ఎల్‌బీసీ, సుంకిశాల కూలిపోయినప్పటికీ పోలవరం ప్రాజెక్టు కాపర్‌డ్యాం కొట్టుకుపోయినప్పటికీ కమీషన్లు ఎందుకు వేయలేదని రేగా ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ రెండూ దొంగనాటకాలు ఆడుతున్నాయని, వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టమని రేగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, గువ్వా రాంబాబు, ముద్దంగుల కృష్ణ, యాదగిరిగౌడ్, రవిప్రసాద్, వేర్పుల సురేష్, సకిని బాబూరావు, ఉప్పతల రామారావు, రాహుల్‌గౌడ్, అక్కి నర్సింహారావు, బర్ల సురేష్, కేతా అప్పాజీ, సుజాత, సుప్రియ, జోష్నా, పాయం తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ వద్దు

## - టీఎన్‌జీవోస్ ఉద్యోగుల నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 ః




పెన్షన్ నిరసన దినంగా పాటిస్తూ మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని టీఎన్‌జీవోస్ ఉద్యోగులు సీపీఎస్ వద్దూ.. ఓపీఎస్ ముద్దు అనే నినాదంతో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీమేరకు సీపీఎస్ విధానం రద్ధుచేయాలని, తక్షణమే ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. లంచ్‌బ్రేక్‌లో కళాశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు జి.రవి, కృష్ణారావు, శ్రీనివాసరావు, నర్సయ్య, వేణుగోపాల్‌లతో పాటు ఏటీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 ః



రేపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగొండ మండల బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికేందుకు పినపాక నియోజకవర్గ శ్రేణులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభను విజయవంతం చేసేందుకు పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్‌పార్టీ అనుబంధ సంఘాలైన మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఐ ఎ న్ టీ య యూ సీ , ఎన్‌ఎస్‌యూఐలతో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సభ విజయవంతం కోసం గట్టిగా కృషిచేయాలన్నారు. పినపాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# కొత్తగూడెంలో భారీ వర్షం

## - విద్యానగర్ కాలనీలో స్తంభించిన రాకపోకలు

## - యుద్ధ ప్రాతిపదికపై పనులు చేపట్టిన పంచాయతీ అధికారులు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:






కొత్తగూడెం పట్టణంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం వల్ల చెరువులు నిండి మత్తడి చేయటం వల్ల విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది . స్థానిక ఎస్ ఐ రవికుమార్ ఆధ్వర్యంలో దారి మళ్లించారు . గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి వర్షపు నీరు పోకుండా ఉండటంతో ప్రోక్లైన్ సాయంతో బైపాస్ రోడ్డు నుండి రామవరం వెళ్లే ప్రధాన రహదారి వెంబడి చెత్తాచెదారం తొలగించి భారీ కాలువలు తీసి నీరు ప్రవహించే విధంగా చేశారు . దీంతో కాలువలలో నీరు ప్రవహించడం వల్ల విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారిపై నిలుచున్న నీరు తగ్గుముఖం పట్టింది . పలు రాజకీయ పార్టీల విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారిని సందర్శించి నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూడాలని వారు డిమాండ్ చేశారు . పంచాయతీ సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం ప్రోక్లైన్ సాయంతో కాలువలు తీయడంతో పాటు రోడ్డుపై చేరిన ఇసుక చిన్న చిన్న రాళ్ళను తొలగిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా రామకృష్ణ , శానిటేషన్ సూపర్వైజర్ దుర్గాప్రసాద్ , బిల్ కలెక్టర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .




# సిపిఎం నాయకుడికి ఘన నివాళి



అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:

మండలం మల్లెల మడుగు గ్రామ పంచాయతీలోని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,నెల్లిపాక సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ సోలిపురం నర్సిరెడ్డి అకాల మరణం చెందడంతో వారికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు,అనుబంధ రైతు సంఘ జిల్లా నాయకులు సర్గం బాల నరసయ్య అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండి రాములు, గొడుగు వెంకన్న, బొడ్డు రాములు,తూము వెంకన్న, పగడాల అశోక్ రెడ్డి,తునికేసి సుధాకర్ రెడ్డి,ఆవుల సుధాకర్, సింగం సత్యనారాయణ మంగి వెంకటరమణ,బొల్లం ఐలయ్య గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగినది.

# ఆగస్టు నెలలో 100 ప్రసవాలు

## - మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి రికార్డు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 01 ః

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆగస్టు నెలలో రికార్డుస్థాయిలో 100 ప్రసవాలు జరిగినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ తెలిపారు. గతంలో 2023 సెప్టెంబర్ నెలలో 87ప్రసవాలు జరగ్గా.. ఆరికార్డును బ్రేక్‌చేస్తూ ఈ ఏడాది ఆగస్టు నెలలో 100 మంది మహిళలు ప్రసవించడం ఓ రికార్డు అనాననరు. ఆస్పత్రి సిబ్బందిపై నమ్మకం ఉంచి ప్రత్యేక వైద్యనిపుణులను నియమించి వారికి అదనపు ఇన్సెంటీవ్స్ అందించడంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వెన్నంటి అందించిన ప్రోత్సాహమే ఈ రికార్డుకు కారణమని సూపరింటెండెంట్ తెలిపారు. జిల్లాలోని వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులను ఉన్నతస్థాయిలో ఉంచేందుకు నిరంతరం కృషిచేస్తున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తమకు నిరంతరం మార్గనిర్ధేశం చేస్తున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఘనత సాధించడంలో కృషిచేసిన గైనకాలజీ వైద్యులు డాక్టర్ పద్మ, డాక్టర్ అజంత, అనస్తీషియా డాక్టర్ ప్రసాదరావు, పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సుప్రియ, రేడియాలజిస్టు డాక్టర్ ప్రణవ్, జనరల్ మెడిసన్ డాక్టర్ సాయిమోహన్, మిడ్‌వైఫ్ లేబర్ రూమ్, ఓటీ సిబ్బంది, ఇతర పేషెంట్‌కేర్, శానిటేషన్ సిబ్బందికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# రాజకీయ కక్షతోనే కేసీఆర్‌పై ఆరోపణలు..

**- కాళేశ్వరంపై అసత్య ప్రచారం..**

**- నిరసనలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ..**

ఇల్లందు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ఆరోపణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ కి అప్పగించడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల వ్యవహరించిన తీరును, కుట్రలను నిరసిస్తూ సోమవారం కొత్త బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెసిఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక కక్షపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది అన్నారు. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకు నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ హయంలో కేవలం 94 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పండిన పంటెంత, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పండిన పంట ఎంతో అందరికీ తెలిసిన విషయమే అన్నారు. కెసిఆర్ ముందు చూపు వల్ల దాదాపు మూడు కోట్ల టన్నుల ధాన్యం పండి దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. ఇంత పంట పండింది కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కాదా అని ప్రశ్నించారు. వాస్తవాలు ఇలా ఉంటే అసెంబ్లీలో అత్యవసర సమావేశం పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టుపై అర్ధరాత్రి వరకు చర్చ చేయడం విచిత్రంగా ఉందన్నారు. అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్ లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మైకులు కట్



చేశారన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయంలో పదేళ్ల కాలంలో రెండున్నర లక్షల కోట్లు అప్పు చేస్తే, ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 20 నెలలోనే రెండున్నర లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. అయితే రాష్ట్రంలో ఎక్కడ కూడా ఒక ప్రాజెక్టు నిర్మించలేదని, ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై సిబిఐకి అప్పగించడం అంటే ఆ ప్రాజెక్టును మూసివేసి ఇక్కడ నీళ్లను ఆంధ్రకు తరలించే కుట్ర తప్ప మరొకటి కాదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, న్యాయస్థానాలపై మాకు నమ్మకం ఉందన్నారు. చివరకు న్యాయమే గెలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలకు, ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు రానున్న కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణలోని రాష్ట్ర ప్రజలందరూ కేసీఆర్ వెంటే ఉన్న విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలువేరి సత్యనారాయణ, శీలం రమేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, కటకం పద్మావతి, కొడకంచి పద్మ, దాస్యం ప్రమోద్, రబ్బు, శారద, చాంద్, లాల్ సింగ్, వీరభద్రం తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలి

**- రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురా**

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కార్మికుడికి అందేలా, అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ డిమాండ్ చేశారు. సోమవారం ఇల్లెందు గోవింద్ సెంటర్లో గల పెన్నడర్ల భవనంలో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల మండల సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారిమళ్లిస్తూ భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు పథకాలు అమలులో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. అందమైన భవనాలు కడుతున్న భవనిర్మాణ కార్మికులకు కనీసం సొంత ఇల్లు కూడా లేక దుర్భరమైన జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భవన నిర్మాణ రంగంలో 37రకాల పనులు నిర్వహిస్తున్న కార్మికులు ఉన్నప్పటికిని సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి కూడా అనేక ఇబ్బందులను కలిగిస్తున్నారని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షలు,సహజ మరణానికి, అంగవైకల్యానికి 5 లక్షలు,ప్రసూతికి, వివాహానికి లక్ష రూపాయలు,దహన



సంస్కారాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని కార్మికులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు బొర్ర రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె.సీతా రామయ్య,జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపూరి ఉపేందర్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈకార్యక్రమంలో భాణోత్ బాల,సక్రాం, బొమ్మలబోయిన వెంకన్న,ఊకే అబ్బయ్య,మూగల రమేష్,గగులోత్ సురేందర్,సందూరి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# 56 రకాల స్వీట్లతో గణనాథుడికి నైవేద్యం

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



పట్టణంలోని జగదాంబ సెంటర్ ఆటో స్టాండ్, వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సోమవారం 56 రకాల స్వీట్లతో గణనాథుడికి నైవేద్యం సమర్పించారు. అదేవిధంగా భారీ స్థాయిలో కుంకుమార్చన సైతం నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో



హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్

**- కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

ఈ నెల మూడవ తారీఖున చండ్రుగొండ మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఒక ప్రకటనను విడుదల చేశారు. విఎం బంజర నుండి చండ్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే



వాహనాలు కల్లూరు,తల్లాడ,ఏన్కూరు మరియు జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాలి. అదే విధంగా కొత్తగూడెం నుండి విఎం బంజర వైపు ప్రయాణించే వాహనదారులు జూలూరుపాడు,ఏన్కూరు,తల్లాడ మరియు కల్లూరు మీదుగా విఎం బంజర వైపు ప్రయాణించాలని కోరారు. ఇట్టి ట్రాఫిక్ డైవర్షన్ మూడవ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బందులు,ఆటంకాలు తలెత్తకుండా,ట్రాఫిక్లో చిక్కుకోకుండా పోలీసు వారు చేపట్టే ట్రాఫిక్ డైవర్షన్ ను గమనించి ప్రజలు సహకరించాలని డిఎస్పీ ఈ సందర్భంగా కోరారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# జస్టిస్ ఘోస్ కమిషన్ నివేదిక సత్య దూరం: దిండిగాల

ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పిసి ఘోస్ ఇచ్చిన నివేదిక అంతా సత్యదూరమని బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆరోపించారు. పట్టణంలోని జగదంబ సెంటర్ వద్దనున్న తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలను ఖండిస్తూ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ జరుగుతుండగా హరీష్ రావు, కేటీఆర్ లు మాట్లాడకుండా మైకులు ఖుర్చు కట్ చేశారని విమర్శించారు. నిన్నటి వరకు సిబిఐ ఎంక్వయిరీ అవసరం లేదన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాత్రికి రాత్రే సిబిఐ కి అప్పజెప్పాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నాడని ప్రశ్నించాడు. రాజకీయ కుట్రలో భాగంగానే బి ఆర్ఎస్ పై, కేసీఆర్ పై బురద జల్లుతున్నారని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా భయపడేది లేదన్నారు. కాంగ్రెస్, బిజెపి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబీ, జబ్బార్, వసంత్, సన రాజేష్, రాజశేఖర్, పోశం, చిన్నారి తదితరులు ఉన్నారు.

# ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య తెలిపారు. ఆగష్టు2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.93 లక్షల టన్నులకు గాను 1.79 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 46 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.16 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.45 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.25, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.86 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. ఆగస్టు నెలలో 4 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 14.41 లక్షల టన్నులకు గాను 10.66 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 74 ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# నూతన ఏంఈవోగా మధురవాణి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:



నూతన ఏం ఈ వో గా మధురవాణి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఏం ఈ వో గా విధులు నిర్వహించిన ప్రభుదయాల్ పదవీ విరమణ పొందడం తో బూడిద గడ్డ హై స్కూల్ ప్రధానోపాయురాలి గా విధులు నిర్వహిస్తున్న మధురవాణి ఏం ఈ వో గా నియమించబడ్డారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు స్వీకరించారు.

# పార్కెలగండిలో ఉద్దీపకము!!2 టిఎల్ఎం మేళ

*దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పార్కెలగండి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారంఉద్దీపకము!!2 టిఎల్ఎం మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదమ్మపేట ఎటిడిఓ డివిజన్ పరిధిలోని 7 పే సెంటర్ స్కూల్స్, ఎపిఎస్,జిపిఎస్ పాఠశాలలకు చెందిన 147 మంది ఉపాధ్యాయులు వారు తయారు చేసినటిఎల్ఎం ప్రాజెక్టలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని భద్రాచలంఐటిడిఏ పిఓ బి రాహుల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నవిద్యార్థులచేత ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిఎల్ఎం మేళలోని



ఉపాధ్యాయుల ప్రదర్శనలను పిఓ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈప్రదర్శనలో తెలుగు, గణితంలకు సంబంధించిన ప్రదర్శనలు జరుపగా వీటి ద్వారాప్రాథమిక దశలో విద్యార్థులకు విషయ పరిజ్ఞానంను అందించడం దీని ప్రధానఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఎంతోకష్టపడి ఆకర్షణీయంగా తక్కువబడ్జెట్‌లో విద్యార్థులకు బోధనలో



ఉపయోగపడే విధంగా ఈ టిఎల్ఎంలను తయారుచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిడి మణెమ్మ, ఎసిఎంఓ రమేష్, ఎటిడిఓ చంద్రమోహన్, ఎంఇఓ కీసరి లక్ష్మి ్ర, పలు పాఠశాలలఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పని ముంపు తిప్పలు... ప్రజల ఇక్కట్లు...

**పశువైద్యశాల, ప్రధాన రహదారి, వ్యాపార సముదాయాలు నీట మునగ**

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 1 ప్రభాత వార్త*

:ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారి, పశు వైద్యశాల,షాదీ ఖానా, వ్యాపార సముదాయాలు, ఇళ్లల్లోకి వరద చేరి పూర్తిగా నీట మునిగాయి.ముంపుతో వాహనల రాకపోకలకు,పాద చారలు, ద్విచక్ర వాహనదారులు, పాఠశాల కి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు తప్పని తిప్పలు. వర్షాకాలంలో ప్రతి ఏటా ముంపు తప్పడం లేదు. ఈ



సమస్యపై గ్రామస్తులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు పలుమార్లు ముంపు సమస్యపై విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించి ఆర్



అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలతో ఆర్ అండ్ బి అధికారులు రహదారి తవ్వి కొత్తగా గతంలో ఉన్న చిన్న తూరలు తీసి, పెద్ద తూరలు ఏర్పాటు చేశారు. అవి ఏర్పాటు చేసిన ఫలితం శూన్యం.అప్పకుంట చెరువు నిండి అలుగు ఉధృతంగా ప్రవహిస్తునడంతో వర్షాకాలంలో ముంపు తప్పడం లేదు. సమస్యను పూర్తిగా పరిష్కారం లభించాలంటే గతంలో వలె బాలాజీ థియేటర్, పశు వైద్యశాల వద్ద వంతెన ఏర్పాటు చేసి డ్రైనేజీల వెడల్పు పెంచాలని గాయత్రి నగరవాసులు, గ్రామస్తులు కోరారు. వరద ప్రవాహంతో పంట పొలాలు చెరువుల తలపిస్తున్నాయి.ఇళ్లల్లోకి వరద నీళ్లు చేరి, విష సర్పాలు ఇళ్లల్లో ప్రవేశిస్తున్నాయని, రాత్రి సమయాలలో పిల్లా,పాపలతో ప్రాణాలు అరచేతులో పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ముంపు నివారణకు తగు చర్యలు



తీసుకోవాలని కోరారు.బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన..గత పాలకులు ప్రస్తుత పాలకులు నిరక్ష ్యం వల్ల దమ్మ పేట పాల్వంచ, రహదారితోపాటు,దుకాణాలు,పశు వైద్యశాల, గాయత్రీ నగర్, నీట మునుగుతున్నాయని కాసులకి కక్కుర్తి పడి బ్రిడ్జి నిర్మించకుండా తూరలు వేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు.డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం,కాలవలు కబ్జా గురవడం,పాలకుల పట్టించుకోకపోవడం వంటి కారణాలతో ప్రతి సంవత్సరం వరద ముంపు తప్పటం లేదని వెంటనే వంతెన నిర్మించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరరావు, తంబళ్ల రవి,పసుపులేటి నాగరాజు,నాగుల చందు,సోయం వెంకట్,టి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ కొలిగిపోగు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కంట కన్నీరే మిగిలే..

*కొణిజర్ల సెప్టెంబర్ 01 ప్రభాత వార్త:*

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుండి అన్నదాతలకు ఓ ప్రక్క యూరియా అందక పంటలు కునారిల్లుతుండగా, మరోపక్క భారీ వర్షాలకు పంటలు నీటమునిగి పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో సర్వం కోల్పోయి చివరికి రైతన్న కళ్ళల్లో కన్నీరు తప్ప మిగిలిందేమీ లేదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు , వరదల వల్ల , కొణిజర్ల మండలంలోని తనికెళ్ళ గ్రామం లోని పంట పొలాల్లో దిగి నీట మునిగిన వరి పంటను, దెబ్బతిన్న ప్రత్తి ,పెసర పంటలను సోమవారం పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులు అనేక కడగండ్లకు గురవుతు , సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు . జూన్ నెలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగా కొంచెం ముందు వెనుకగా రైతులు పత్తి పెసర పంటలు వేయగా తీవ్రమైన ఎండల వల్ల పంటలు దెబ్బతిన్నాయన్నారు. మిగిలిన పంటలైన కాపాడుకుందాం అనుకున్న సందర్భంలో భారీ వర్షాలు ,వరదల వల్ల పంటలు నాశనం అయ్యాయని , ఈ పరిస్థితుల్లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు చూపు లేకపోవడం వల్ల యూరియా కొరత తలెత్తిందని విమర్శించారు. ఇలా అన్ని విధాలుగా రైతులు నష్టపోయి కోలుకోలేని పరిస్థితులు డపరించినాయని వాపోయారు. పంటల భీమా పథకం రైతుల్ని ఆదుకోలేని విధంగా పలులోసుగులు ఉన్నాయని విమర్శించారు. రైతును యూనిట్ గా తీసుకొని పంట నష్టానికి బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు .

ఇప్పటికే రైతులు వరి , ప్రత్తి , పెసర పంటలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని వెంటనే రైతులను ఆదుకోవాలని ఎకరా వరికి ఇరవై వేల రూపాయలు, ప్రత్తి ,పెసర పంటలకు ఎకరాకు ముప్పై వేల రూపాయలు చెల్లించి రైతులను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నగదును అందించాలని కోరారు. వేలాది ఎకరాల్లో వరి పంటలు నీళ్లల్లో మునిగి పాచి పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రత్తి పంట ఎర్రబారిందని, నీరు చిచ్చు పడిందన్నారు. నిత్యం వర్షంతో



పెసర పంట బుజాడాలు అయ్యాయని తెలిపారు. భారీ వర్షాలకు వరదలకు దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నీట మునిగిన పంటలను పరిశీలించడానికి వచ్చిన బృందంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు , జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండ పాటి రమేశ్,సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, మిడి కంటి వెంకటిరెడ్డి , సిపిఐ కొణిజర్ల మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కర్ రావు ,సహాయ కార్యదర్శి మణిగ కోటేశ్వరరావు , గ్రామ శాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు , బానోత్ రామయ్య పెదమల్ల రత్తమయ్య పొట్లపల్లి నరసింహారావు , నరేష్ సీతారాములు , లాకావత్ రాములు , కమటాల భిక్షం , సంగెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పుస్తకమే విద్యార్థులకు మంచి నేస్తం: కాంప్లెక్స్ హెచ్ఎం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*



పుస్తకమే విద్యార్థిని, విద్యార్థులకు మంచి నేస్తం అని అశ్వారావుపేటకాంప్లెక్సు హెచ్ఎం పి హరిత పేర్కొన్నారు. సోమవారం కాంప్లెక్స్ పరిధిలోని చిన్నంశెట్టి బజార్ ప్రాథమిక పాఠశాలలో పుస్తక పఠనోత్సవాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పుస్తకంతోగడిపితే అనేక విషయాలు తెలుస్తాయని ప్రపంచంలో జరిగే అన్ని విషయాలను అవగాహనచేసుకోవచ్చునని తద్వారా జ్ఞానవికాసం జరుగుతుందని అన్నారు. నేటి నుండి 15రోజుల పాటు కాంప్లెక్సులోని అన్ని పాఠశాలల్లో పుస్తక పఠనోత్సవాన్నినిర్వహిస్తున్నామని ప్రతిరోజు వారీ ప్రణాళికతో విద్యార్థులకు గ్రంథాలయపుస్తకాలను వినియోగించి విద్యార్థులలో పఠనాశక్తిని పెంపొందించేందుకుకార్యాచరణను అమలు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులందరూ దీనినిసద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. అనంతరం గాంధీబొమ్మసెంటర్ లోనిప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పుస్తక పఠన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వలపర్ల బాబూరావు, కావ్య, అరుణ, సుజాత, సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాలచెరువులో పర్యటించిన జూపల్లి



*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలచెరువు గ్రామంలో సోమవారంతెల్లవారుజామున కురిసిన వర్షానికి గృహ సముదాయాల్లోకి వరద నీరు చేరుకుంది.గ్రామంలో డ్రైనేజీలు జరిగా లేక ఇళ్ళల్లోకి నీరు చేరడంతో ప్రజలుఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులుజూపల్లి రమేష్ గ్రామంలో పర్యటించి పరిశీలించారు. అనంతరం మున్సిపల్‌కమీషనర్‌తో గ్రామంలో పర్యటించి ఇళ్ళల్లోకి నీరు నిల్వలేకుండా చర్యలుతీసుకోవాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దంచికొట్టిన వర్షం రాకపోకలకు అంతరాయం

## రోడ్లపై నిలిచిన వర్షపు నీరు

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట మండల ఆదివారం అర్ధరాత్రి వర్షం దంచికొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తుండగా రహదారులపై నుండి మురికికాలువలు పొంగి ప్రవహించాయి. అంకమ్మ చెరువు అలుగు పారుతుంది. వాగులుపొంగిప్రవహిస్తుండటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. మండలపరిధిలోని వాగొడ్డుగూడెం కల్వర్టుపై నుండి వరద నీరు ప్రవహిస్తుండటంతోరాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా పేరాయిగూడెం, గుర్రాలచెరువు,వడ్డెరబజార్ ప్రాంతాల్లో గృహ సముదాయాల్లోకి వర్షపు నీరు చేరుకుంది.

# బిసి రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

. కారేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త,

ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనిని బీసీ సంఘం నాయకులు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి మండల బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను గత ఏ ప్రభుత్వం చేపట్టలేదు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల



సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిన ఘనత రేవంత్ రెడ్డి అని ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న ఘనత రేవంత్ రెడ్డి సర్కార్దని కొని ఆడారు. ఐన్ని రోజులు బీసీల ఓట్ల తో గెలిచిన ఏ నాయకుడు బీసీల గురించి పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చినందుకు రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా బీసీ గణన చేయలేదు, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ధైర్యంగా ఒక్క అడుగు ముందుకేసి బిసి కులగనన చేశారని, కేంద్రంలోఅధికారంలో గల బిజెపి పార్టీ కులగననకు ఎన్ని అడ్డంకులు ఏర్పరిచిన వారి అడ్డంకులను సేదించి రాష్ట్రంలో కులఘనన నిర్వహించి 42!! బీసీలకు కేటాయించడం మనందరికీ ఆనందదాయకమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, పెద్ద బోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, పోల గాని శ్రీనివాస్, ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు, అడప పుల్లారావు, కడారి ఉపేందర్, అనీఫ్,ఎండి యాకుబ్ పాషా, ఎస్ కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్య సేవలకు ఆసరా అంబులెన్స్

కారేపల్లి సెప్టెంబర్ 1: ప్రభాతవార్త

ఎంతోమంది ప్రాణాలను పరిరక్షి స్తూ అత్యవసర వైద్య సేవలకు ఆసరాగా నిలుస్తూ బాధితుల ప్రాణాలను కాపాడుతున్న అంబులెన్స్ సౌకర్యం మండలానికి నేను ఎంతో ఉపయోగకరంగా మారింది.కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం అత్యవసర వాహనం అంబులెన్స్ మంజూరు చేసిన పిదప,ఎంతోమంది ప్రాణాలను నిలుపుతున్నది. అత్యవసర సమయంలో వైద్య సేవలను అందిస్తూ మండల ప్రజల మన్ననలను పొందుతున్నది.గతంలో అత్యవసర సమయంలో పొరుగు మండలమైన కామేపల్లి అంబులెన్స్ రాక కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది.41 గ్రామపంచాయతీలను కలిగి ఉన్న కారేపల్లి మండల ప్రజలకు ఈ అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారాయి.విద్యుత్ ఘాతం,రోడ్డు ప్రమాదాలు,గుండె సంబంధిత సమస్యలు,అత్యవసర పరిస్థితుల్లో పేషెంట్లకు, అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక చికిత్సను అందించి, మెరుగైన వైద్య సేవల కోసం ఖమ్మం పట్టణ వైద్యశాలకు తరలిస్తున్నారు. సకాలంలో పేషెంట్లను ఆసుపత్రులకు చేర్చడం ద్వారా ప్రాణాలను నిలుపుతున్నారు. 2024 డిసెంబర్ 15వ తేదీ నుండి అంబులెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శివకుమార్,ఇన్చార్జి దుర్గాప్రసాద్ గైడెన్స్ పొందుతూ అంబులెన్స్ సిబ్బందిగా వేములపల్లి సంపత్ (పైలట్),చింత అనిత (ఈఎంటి),చేపల రేణుక (ఈఎంటి),అజ్మీరా సంపత్ (పైలట్ ) తమ విధులను నిర్వర్తిస్తున్నారు.24గంటలు చొప్పున డ్యూటీ చేస్తూ విడతల వారీగా సేవలు అందిస్తున్నారు.అంబులెన్స్ మంజూరైన ఆరునెలల వ్యవధిలోనే దాదాపు 1000 కేసులకు సేవలు అందుబాటులోకి అందించారు.సహజంగా ప్రతినెల 70 నుంచి 80 కేసులకు అంబులెన్స్ సేవలు అందించే తరుణంలో కారేపల్లి మండలానికి సంబంధించి ప్రతినెల 130 నుంచి 150 కేసులకు వైద్య సేవలు లభిస్తున్నాయి.పెరిగిన సాధారణ కాన్పులు:సకాలంలో అంబులెన్స్ సేవలు దొరుకుతున్న తరుణంలో గర్భిణీల సాధారణ కాన్పు కేసులు గణనీయంగా పెరిగాయి.ఇటీవల



ఆగస్టు నెలలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న గర్భిణి లావణ్యను అనంతరం తండా వద్ద వరద ఉధృతి నుండి సురక్షి తంగా బయటకు తీసుకొని వచ్చి పిహెచ్సికి తరలించారు.ఈ క్రమంలో లావణ్య సురక్షి తంగా మగబిడ్డకు జన్మనిచ్చింది.ఇతర ప్రాంతాల కేసులకు సైతం వైద్య సేవలు:కారేపల్లి మండలంతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని అనేక కేసులకు కూడా సేవలు అందించిన సందర్భాలున్నాయి.అంబులెన్స్ సేవలు అభినందనీయం:అంబులెన్స్ వాహనం వచ్చిన తర్వాత మండల ప్రజలకు అనేక వైద్య సేవలు లభిస్తున్నాయి.అత్యవసర సమయంలో అంబులెన్స్ వాహనమే ప్రజల ప్రాణాలను కాపాడుతున్న పరిస్థితి ఉన్నది.రోడ్డు ప్రమాదాల

# స్థానిక సంస్థల్లో సమస్యలు పరిష్కరించాలి.. సిపిఎం

కొణిజర్ల సెప్టెంబర్ 01 ప్రభాత వార్త:

స్థానిక సంస్థల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకుల బృందం డిమాండ్ చేసింది. సోమవారం మండల పరిధిలో తనికెళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా సర్వే చేయగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని,ఇట్టి సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి యాస వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,మేరుగు రమణ హాజరై మాట్లాడుతూ గ్రామంలో యాస అనంతరామయ్య నగర్ లో అనేక సమస్యలు దృష్టికి వచ్చాయని, కాలనీలో చెత్త మొక్కలు విపరీతంగా పెరిగాయని,విద్యుత్ లైట్లు సరిగా లేవని కరెంటు స్తంభాల సమస్య ఉందని, వర్షం వస్తే వీధులు మొత్తం బురదమయం అవుతున్నాయని, కాలనీలో బోరింగ్ వద్ద ప్లాట్ఫామ్ లేకపోవడంతో దోమలు, చెత్త విపరీతంగా పెరుగుతున్నాయని, యాసా అనంతరామయ్య ఇంటి వద్ద నుండి నిర్మించినటువంటి సీసీ రోడ్డుకు ఇరువైపులా



మరం పోయాలని, గ్రామపంచాయతీ కాలనీలో కాలనీలో డ్రైనేజీ లేక వర్షం వస్తే ఇళ్లల్లోకి నీరు రావడం వల్ల చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా రోడ్లమీద ప్రస్తుతం మట్టి పోసి సీసీ రోడ్లు నిర్మించాలన్నారు,కాలనీలో నాలుగు బోర్లు రిపేర్ లో ఉన్నాయని, వెంటనే రిపేరు చేయించాలని గ్రామం మొత్తం మీద గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను తిప్పి పేరుకుపోయినటువంటి చెత్తనంతా డంపింగ్ యార్డ్ కి తరలించాలని,గ్రామం మొత్తం కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, దోమల మందు పిచికారి చేయాలని వారు అన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు నిధులు లేవని చెప్తున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమ స్యను పరిష్కరిం చాలని, లేనిచో ప్రభు త్వంపై ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మం నిర్వహి స్తా వ ు ని హెచ్చరించారు. ఈ సంద ర్భంగా సమ స్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు.ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ నిధుల సమస్య ఉందని తక్షణమే పంచాయతీ పరిధిలోని పనులన్నీ పది రోజులలో చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ, యాస రామారావు, పెదమల్ల పద్మినీ తిలకం, తాళ్లపల్లి విజయ, అన్నారపు వెంకటేశ్వర్లు, పుప్పాల సీతారావమ్మ, మాదిని వెంకటరమణ,మాజీ వార్డ్ మెంబర్ తుప్పతి నాగలక్ష్మి ్మ, షేక్ సైదాబీ, పేరసాని సుధా,పుప్పాల స్వాతి, లేడిపోయిన ధనమ్మ, రాధమ్మ, ముత్తమ్మ,భూలక్ష్మి ్మ, తదితరులు పాల్గొన్నారు.




## వృద్ధాశ్రమంలోఘనంగా నందిగామ స్వేచ్ఛామృత జన్మదిన వేడుక..



.!వైరా రూరల్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

నీ తోడు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. వైరా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలోని వృద్ధాశ్రమంలో నీ తోడు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్ కుమార్తె స్వేచ్ఛ అమృత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి వైరా ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై స్వేచ్ఛ అమృతాను ఆశీర్వదించారు.. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులకు చిన్నారులకు పాలు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మిట్టపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇంట్లో జరిగే ఏ కార్యక్రమమైనా సామాజిక సేవతో జరుపుకోవాలని.. సాటివారికి సేవ చేయాలనే మంచి భావాన్ని అందరూ అలవర్చుకోవాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమంలో, పాస్టర్ పాల్ నర్సింహా రావు,వృద్ధాశ్రమం ఇంచార్జి తలారి కవిత,నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్,వైరా ఆర్యవైశ్య మండల కోశాధికారి సముద్రాల మురళీకృష్ణ, కుటుంబ సభ్యులు నందిగామ యలమంద,అన్నమ్మ, నందిగామ దయామని, నందిగామ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణికి పలువురు అధికారుల గైర్హాజర్ నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

కారేపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:




మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణికి ఈవారం పలువురు ప్రభుత్వ అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజల సమస్యలను వినిపించి, వెంటనే పరిష్కార మార్గాలు చూపించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఈ వేదికలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గైర్హాజరు కావడం సింగరేణి మండలంలో అలవాటుగా మారింది.ప్రజావాణికి హాజరుకావాల్సిన అధికారులు బదులు కేవలం కింది స్థాయి సిబ్బందిని పంపి మొక్కుబడిగా కార్యక్రమాన్ని నెట్టేస్తున్న పరిస్థితి నెలకొంది. మరికొందరు అధికారులు అయితే రిజిస్టర్లో సంతకం పెట్టడం కోసం మాత్రమే వస్తూ, ప్రజల సమస్యలు వినకుండానే కార్యాలయం బయటే తిరుగుతూ వెళ్లిపోతున్నారు.ఈ నిరక్ష ్య ధోరణి కారణంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోతున్నారు. ఫలితంగా ప్రజావాణి ప్రభావం తగ్గిపోగా, కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, మండల స్థాయిలో జరుగుతున్న ప్రజావాణిపై కఠినమైన పర్యవేక్షణ చేపట్టి, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై తహసిల్దార్ అనంతుల రమేష్ ను వివరణ కోరగా గైర్హాజరైన ప్రభుత్వ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

# గణేష్ నవరాత్రి మండపాల్లో సింగరేణి అధికారుల పూజలు...

**సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి పి.వి.ఎన్ కాలనీలో ఏర్పాటు చెసిన శ్రీ మహాగణపతి మండపంలో సోమవారం సింగరేణి ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఎన్వీఆర్ ప్రహల్లాద్ , ఎం వి నరసింహారావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ శ్రీనివాసరావు , వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐ.ఎన్.టి.యూ.సి బృందం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన మాహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వామి వారి అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్ కాలనీ ఉద్యోగస్తులందరూ కలిసి ప్రతి సంవత్సరం వినాయక విగ్రహ ప్రతిష్టాపన చేస్తూ, అంగరంగ వైభవంగా స్వామి వారికి భక్తి శ్రద్ధలతో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విగ్రహ దాతలుగా మోహన్ , సంధ్యారాణి పుణ్య దంపతులచే ప్రతిష్టించిన స్వామివారి విగ్రహం ఎంతో శోభాయమానంగా ఉందని తెలిపారు.



లోక కళ్యాణార్థం, సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ రక్షణార్థం ప్రతి ఏటా వినాయక చవితి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో కాలనీ కుటుంబ సభ్యులు అందరూ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కుటుంబ సభ్యులు , సింగరేణి అధికారులు , ప్రజా ప్రతినిధులు , యూనియన్ నాయకులు , ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఆయా కమిటీ చైర్మన్ నరుకుల్లా.... గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ తో పాటు గౌడ సూర్యనారాయణ బజార్ సెంటర్లో గణేష్ మండపాలలో శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ నరుకుల్లా అప్పారావు దర్శించుకుని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అప్పారావు చేతుల మీదుగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.



# వర్షానికి పొంగిన వాగు...

## - కిష్టారం యాతాలకుంట గ్రామాల మధ్య

## రాకపోకలు బంద్...

**సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**





ఆదివారం రాత్రి నుంచి తెల్లవారులు ఆకస్మాత్తుగా కుండ పోతగా కురిసిన వర్షానికి పైనుంచి వచ్చే విపరీతమైన వరద కారణంగా కిష్టారం టు యాతాలకుంట గ్రామాల వైపు వెళ్లే వాగు పొంగి పొర్లింది. కిష్టారం గ్రామ సమీపంలోని సత్తెమ్మ తల్లి గుడి సమీపంలో లో లెవెల్ వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ విషయం తెలుసుకున్న కిష్టారం గ్రామపంచాయతీ సెక్రటరీ రమణ తన సిబ్బందితో హటావోటీన వరద రోడ్డుపై నుంచి వెళుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి యాతాలకుంట వైపు, కిష్టారం వైపు రెండు వైపులా ట్రాక్టర్లు అడ్డుపెట్టి రాకపోకలనే బంద్ చేయించారు. అలాగే సత్తుపల్లి టు ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి మీద కిష్టారం సమీపంలో ఈ వర్షం వల్ల పైనుంచి వరద తీవ్రత రావడంతో రోడ్డుపై రెండు అడుగులు నీరు చేరటంతో రాకపోకలను అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సెక్రటరీ రమణ తన సిబ్బందితో దగ్గరుండి నీరు తగ్గేంత వరకు ఉండి వాహనాలు మళ్ళీ తిరిగి వెళ్లే విధంగా పునరుద్ధరింపజేశారు.

# సత్తుపల్లిని ముంచెత్తుతున్న వరద...

## - ఆక్రమణల నుండి సత్తుపల్లిని కాపాడండి...

## - సిపిఐ దండు

**సత్తుపల్లి సెప్టెంబర్1 ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో వైద్య, విద్యా, వ్యాపార, రాజకీయ, తదితర రంగాల్లో, దినదినాభివృద్ధి చెందుతుండటంతో కొందరు అక్రమార్కులు, కాలవలు, చెరువులు, డ్రైనేజీలు, ప్రభుత్వ భూములు పై కన్నేసి ఆక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఇలా ఇష్టానుసారంగా ఎవరికి వారు ఈ అక్రమ కట్టడాలతో నిర్మించడం వల్ల వర్షాలు సమయములో నీరు బయటకు వెళ్ళటానికి వీలుపడక రోడ్లపై నీరుచేరటంతో రహదారులు చెరువుల్ని మరిపిస్తున్నాయి. కాలవల, చెరువులు, డ్రైనేజీలను, ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టకపోతే ఈ వర్షపు నీరు పల్లపు ప్రాంతాల వైపు ఎవరికీ ఇబ్బంది లేకుండా బయటకు వెళ్లేవని పట్టణ ప్రజలు పలువురు పేర్కొంటున్నారు. గత నాలుగు రోజులు క్రితం కురిసిన భారీ వర్షాలకు, ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారులు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు వల్ల ఏంసూరు వైపు వెళ్లే అర్బన్ పార్కు సమీపంలో రహదారిని ఈ వరద నీరు ముంచేసింది, అలాగే ఇల్లు మీదగా పొలాల మీదగా కిల్లీ ఫ్యాక్టరీ, సమీపంలో ఎమ్మార్ గార్డెన్ వద్ద ప్రధాన రహదారిని వరద నీరు ముంచేయడంతో రాజీవ్ కాలనీ సిద్ధారం వైపు వెళ్లే ప్రజలకు వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సత్తుపల్లిలో హైడ్రా అమలు చేయండి.. దండు సత్తుపల్లి నలువైపులా చెరువులు,కుంటలు, కాలువలతో పాటు అక్రమ నిర్మాణాలు కారణంగా గత నాలుగు రోజుల క్రితం, ఆదివారం



రాత్రి కురిసిన భారీ వర్షానికి సత్తుపల్లి పట్టణాన్ని వరదతో ముంచేసిందని, ఈ అక్రమ కట్టడాలు హైదరాబాద్ లో కొనసాగుతున్న హైడ్రా లాగా సత్తుపల్లిలో కూడా అమలు చేసి ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని సిపిఐ నాయకులు దండా ఆదినారాయణ అధికారులను కోరుతున్నారు. గత ప్రభుత్వంలో సత్తుపల్లి పట్టణంలోనూ చుట్టుపక్కల ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టటం వల్ల ఈ వరదల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, కుంటలు, చెరువులు,ఎక్కడికక్కడ ఆక్రమించి రియల్ ఎస్టేట్ పేరుతో వాగులను వంకలను ఆక్రమణ చేసి దొంగ పాసుబుక్కులు దొంగలు రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సత్తుపల్లిని వరద ముంచేత్తుతుందని అట్టి నిర్మాణాలపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టి సత్తుపల్లి ని కాపాడాలని దండు ఆదినారాయణ మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. భవిష్యత్తులో సత్తుపల్లి పట్టణం వరద ముంపు రాకుండా అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని దండు డిమాండ్ చేశారు.

# రాజిరెడ్డిని సన్మానించిన నాయకులు

**రుద్రంపూర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదివారం పదవి విరమణ చేసారు. ఆయన పదవి విరమణ మహోత్సవ సందర్భంగా టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాసరావు, కార్పొరేట్ ఉపాధ్యక్షులు ఎల్లందు ఉపాధ్యక్షులు జాఫర్



హుస్సేన్, మణుగూరు ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు గజమాలతో ఘనంగా సత్కరించారు. రాజి రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో చిరకాలం ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము.




# సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం...

**సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కులస్తులకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసినందుకు, పిసిసి ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ల ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి రింగు సెంటర్లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేశారు. గతంలో ఏలిన ప్రభుత్వాలు బీసీకులస్తులనుపట్టించుకోలేదని నేడు ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి 42 శాతం అసెంబ్లీలో బిల్లు తీర్మానం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల, పట్టణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శివ వేణు, గాదె చెన్నారావు, లా ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అనే నినాదాలతో ఈ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు పింగళి శామ్యూల్, ఎండి కమలపాషా, మానుకోట ప్రసాదు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# గణేష్ మండపం వద్ద ముగ్గులు పోటీలు...

**సత్తుపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద అయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంటారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని గంగారం గ్రామంలో జలగం నగర్1 వినాయక మండపం వద్ద మహిళకు ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన బండారు మారేసు కుమారి దంపతులు ఏర్పాటు చేయగా, ముగ్గులు వేసిన మహిళల్లో మొదట, ద్వితీయ, తృతీయ, విజేతలగా నిర్ణయించారు. ఈ పోటీల్లో పలువురు మహిళలువినాయకుడు విగ్రహాన్ని వివిధ రంగులతో మహిళలు తీర్చిదిద్దారు. రంగులు వేసిన మహిళలకు మొదటి బహుమతి గా రూ 2116 లు చొప్పున, ద్వితీయ బహుమతి రూ1116 లు చొప్పున తృతీయ బహుమతి రూ516 లు చొప్పున మహిళలకు నగదు బహుమతుని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు భక్తులు హాజరయ్యారు.






# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి...

## .వాగ్దానాలు విస్మరించిన కాంగ్రెస్...
## పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్



**ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త**

అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు.సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించగా ఆ సర్వేలో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారన్న విషయం నిర్ధారణ అయిందన్నారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడాన్ని నిరసిస్తూ మండలంలోని జలగం నగర్ వద్ద గల మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి రమేష్ మాట్లాడుతూ....ఖమ్మం రూరల్ మండలంలో శివారు గ్రామాలు కలుపుకొని 65 గ్రామాలు ఉన్నాయని,ఈ గ్రామాల్లో వేలమంది నిరుపేదలు నివసిస్తున్నారని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు,భూములు,ఇళ్ళు ఉన్నవారికే మరల ఇళ్ళు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని,ఉచిత బస్సు ఫ్రీ అనే ఒక గ్యారెంటీతో మాత్రమే కాంగ్రెస్ 20 నెలల పాలన నెట్టుకొచ్చిందని, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి,ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. 57 ఏళ్ల నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు,రైతు బంధు,రుణమాఫీ తక్షణమే అమలుచేయాలన్నారు. ప్రతి మహిళకు నెలకు 2500,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూరియా లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని,రైతులకు సరిపడా ఏరియాను తక్షణమే కేంద్రంతో పోట్లాడైనా సాధించాలన్నారు.ఖమ్మం రూరల్ మండలంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు,ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పరిష్కారం కావడం లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలో,పోరాటాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యేలు మంత్రుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు.పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవికి అందజేశారు.ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్,నాయకులు పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్ రావు,వడ్డమూడి నాగేశ్వరరావు,తోట పెద్ద వెంకటరెడ్డి,పెండ్యాల సుమతి,భూక్య నాగేశ్వరరావు,ఏటుకూరి ప్రసాదరావు,పాపిట్ల సత్యనారాయణ, ధనియాకుల రామయ్య,రాజశేఖర్,వట్టి కోట నరేష్,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,చావా నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,ఏపూరి వరకుమార్,శ్రీను,దొడ్డ వెంకటప్పయ్య,ఆర్వపల్లి శ్రీను,తోట నరేష్ రెడ్డి,పేరాల వీరబాబు,మునగాల లాల్ బాబు,గాయత్రి, రాంబాబు, నాగయ్య,ఉపేందర్,శ్రీనివాసరావు,వెంకటయ్య, రామయ్య,యాదగిరి,రామకృష్ణ,నాగరాజు,ఆంటోనీ,బాలరాజు,లక్ష్మయ్య,సురేష్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోదులబండలో పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టండి

**నేలకొండపల్లి సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**



బోదులబండ గ్రామంలో పారిశుద్ధం పనులు వెంటనే చేపట్టాలని గ్రామ సిపియం కమిటీ సోమవారం సిపి యం కార్యదర్శి కె.వి రామిరెడ్డి ఆధ్వ ర్యంలోపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.గ్రామ వీధులలో వర్షపు నీరు, మురుగు గుంటలో మురుగు నీరు నిల్వ లేకుండా చేయాలని, సీజనల్ వ్యాధుల ప్రభల కుండా గ్రామంలో దోమ ల నివారణ కోసం ఫాగింగ్ చేపట్టాలని, ఉపాధి హామీ బిల్లుల చెల్లిం పులు వెంటనే చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టెకోల వెంకటేశ్వర్లు, సీతారాములు, అనంతు యల్లయ్య, పాల్గొన్నారు.

## రాయగూడెంలో మరో 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరి

**నేలకొండపల్లి సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**

రాయగూడెం గ్రామంకు చెందిన మరో 40 కుటుంబాలు సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి



సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత మూడు రోజుల క్రితం రాయగూడెం గ్రామానికి చెందిన 60 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నాయకులు కొడాలి గోవింద రావు, నంబూరి రామారావుకొర్లకుంట నాగేశ్వరరావు, బోయిన బ్రహ్మం, బైరు లక్ష్మీనారాయణ, సూరేపల్లి ప్రేమ్ కుమార్, సూరేపల్లి ప్రభాకర్, బోయిన సారథి, తీగ రామయ్య, లక్క తిరుపయ్య, నంబూరి నరేందర్, కోసూరి సత్యనారాయణ, కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 3వ తేదీ నుంచి సొసైటీలు, సబ్ సెంటర్లలో యూరియా పంపిణీ

## మండల వ్యవసాయాధికారిణి రామదుగు వాణి




**కూసుమంచి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని రైతులందరికీ సెప్టెంబర్ 3 బుధవారం నుంచి సొసైటీలు, సబ్ సెంటర్లనందు యూరియా పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారిణి రామదుగు వాణి తెలిపారు. సోమవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో పలు వివరాలు వెల్లడించారు. జక్కేపల్లి, చేగొమ్మ, కల్లూరుగూడెం సొసైటీలు, కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ల నందు యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. రైతులు యూరియా కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వబడుతుందని, ఒకవేళ అట్టి రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలని లేదా వారి మొబైల్ నైనా వచ్చిన వారికి ఇచ్చి పంపించాలి. రైతులు కచ్చితంగా గుర్తించవలసిన విషయం ఏంటంటే క్రింద సూచించిన విధంగా ఆయా గ్రామాల రైతులు కచ్చితంగా సూచించబడిన సెంటర్ వద్ద మాత్రమే యూరియాను తీసుకోవాలి. వేరే సెంటర్ కి వెళ్తే యూరియా ఇవ్వబడదు కావున రైతులు గమనించగలరు. చేగొమ్మ సెంటర్ నందు చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులు, జీళ్లచెరువు గ్రామపంచాయతీ నందు జీళ్లచెరువు, కేశవాపురం, మునిగేపల్లి గ్రామాలకు సంబంధించిన రైతులు, పోచారం పాత గ్రామ పంచాయతీ సెంటర్ నందు పోచారం, కిష్టాపురం గ్రామాలకు సంబంధించిన రైతులకు, జక్కేపల్లి సెంటర్ నందు జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ గ్రామాలకు సంబంధించిన రైతులకు, జుజ్జులరావుపేట గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు జుజ్జులరావుపేట, మల్లాయగూడెం గ్రామపంచాయతీల రైతులకు, పెరికసింగారంలోని సొసైటీ గోడౌన్ నందు పెరికసింగారం, గోరీలపాడుతండా, అజ్మీరా హిరామాన్ తండా రైతులకు,గట్టుసింగారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు గట్టుసింగారం, లింగారం తండా, మల్లేపల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు,ఈశ్వరమాదారంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఈశ్వరమాదారం, మంగలి తండా, రాజుపేట, రాజుపేట బజార్ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, పాలేరులోని పాత గ్రామపంచాయతీ భవనం నందు పాలేరు, నరసింహుల గూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, నాయకన్ గూడెంలోని గ్రామపంచాయతీ భవనం నందు నాయకన్ గూడెం, భగత్వీడు గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు, చౌటపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో చౌటపల్లి, బోడియా తండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, గైగొళ్లపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలో గల డోర్ నెంబర్ 1 12 నందు గైగొళ్లపల్లి, లాల్ సింగ్ తండా, సంధ్యాతండా గ్రామ పంచాయతీలకు సంబంధించిన రైతులకు, కొత్తూరులోని గ్రామపం చాయతీ కార్యాలయం నందు కొత్తూరు, ఎర్రగడ్డతండా గ్రామపంచాయతీలకు సంబం ధించిన రైతులకుగురువాయిగూడెంలోని వాటర్షెడ్ భవనం నందు గురువాయిగూడెం, ధర్మతండ, గంగబండతండా గ్రామపంచాయతీలకు సంబం ధించిన రైతులకు, కూసుమంచిలోని సొసైటీ కార్యాలయం నందు కూసుమంచి, తుర్కగూడెం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు, లోక్యతండాలోని గ్రామపంచాయతీ కార్యాలయం నందు లోక్యతండా, కోక్యతండ గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు నేలపట్లలోని పాత లైబ్రరీ భవనం నందు నేలపట్ల, అగ్రహారం గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులకు యూరియా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 3వ తేదీ నుంచి సొసైటీ కేంద్రాలు, సబ్ సెంటర్ లలో రైతులకు యూరియా పంపిణీ

**నేలకొండపల్లి సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**




ఈనెల మూడవ తేదీ నుంచి మండలం లోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వాటి పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ సెంటర్ ల నందు రైతులకు అవసరమైన యూరియను పంపిణీ చేయనున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం.రాధ సోమవారం స్థానిక విలేకరులకు తెలిపారు బుధవారం నుండి పిఎసిఎస్ లు, వాటి సబ్ సెంటర్ లు ముజాపురం, రాజేశ్వరపురం, నాచేపల్లి, నేలకొండ పల్లి, చెన్నారం, రామచంద్రాపురం, రాజారాంపేట, (చెరువుమాదారం) ,పైనంపల్లి, బోదులబండ, మండ్రాజు పల్లి, కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్లు ముజ్జుగూడెం, మంగాపురంతండా శంకరగిరితండా, అమ్మగూడెం, గువ్వలగూడెం, బుద్దారం, అప్పలనరసింహపురం సెంటర్ ల నుంచి రైతులు యూరియ తీసుకోవాలనిచెప్పారు. రైతులు యూరియ కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని, భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియ పంపిణీ చేస్తారని చెప్పారు. ఒకవేళ అట్టి రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలని, లేదా వారి మొబైల్ నైనా ఇచ్చి పంపించాలని ఆమె చెప్పారు.రైతులకు సూచించిన సెంటర్ల నందు ఆయా గ్రామాల రైతులు మాత్రమే యూరియను తీసుకోవాలని, వేరే ఇతర సెంటర్ లకు వెళ్తే యూరి య ఇవ్వరని తెలిపారు.

## పెరిగిన టన్ను పామాయిల్ గెలల ధర

### ఆగస్టు నెలకు టన్ను ధర రూ.19,107గా ప్రకటన

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**

జ్యూలై నెలను పోల్చుకుంటే ఆగస్టు నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధరపెరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్ఫెడ్ అధికారులు ఆగస్టు నెలకు గానుటన్ను పామాయిల్ ధర రూ.19,107లు నిర్ణయిస్తూ సోమవారం ధరను ప్రకటించారు.గత నెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.18,052లు ఉండగా ప్రస్తుతంరూ.1055లు పెరిగి రూ.19,107లుగా నిర్ణయించడం జరిగింది. టన్ను పామాయిల్ గెలల ధర ఆశాజనకంగా ఉండటం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# పోలీస్ శాఖలో ప్రమోషన్ల లొల్లి.!

## 2012 బ్యాచ్ ఎస్ఐల ఆత్మగౌరవ సమస్య

## 13 సంవత్సరాలు సర్వీసు పూర్తి కావస్తున్నా పదోన్నతికి నోచుకోని వైనం

## ఖాళీలతో నిలిచిపోయిన పదోన్నతులు

## తోటి బ్యాచ్ వారికి సెల్యూట్ చేయాల్సిన దుస్థితి

## ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమా.?

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త. :


రాష్ట్ర పోలీస్‌శాఖలో అరుదైన పరిస్థితి నెలకొంది. 2012 బ్యాచ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) పదోన్నతుల విషయంలో తీవ్ర నిరాశతో ఉన్నారు. ఆరు సంవత్సరాల టైం స్కేల్ ప్రకారం పదోన్నతులు రావాల్సి ఉండగా 13 సంవత్సరాలుగా కష్టపడి విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ, వారిలో వందలాది మందికి ఇప్పటికీ ప్రమోషన్లు అందకపోవడం ఉద్యోగ సమస్యను మించి ఆత్మగౌరవ సమస్యగా మారింది.తోటి బ్యాచ్ వారికి సెల్యూట్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని 2012 ఎస్ఐ బ్యాచ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది.శ్రద్ధ, అంకితభావంతో సేవలు అందించినప్పటికీ, ఇప్పటికే పైస్థాయికి చేరుకున్న తమ తోటి అధికారులు కుర్చీల్లో కూర్చుంటే 2012 బ్యాచ్ ఎస్ఐలు మాత్రం వారికి సెల్యూట్ చేయాల్సిన దుస్థితి ఎదురవుతోంది. "ఖాళీలు లేవు" అని కారణం చెబుతూ, కొంతమందికి ప్రమోషన్లు ఇచ్చి, మిగిలిన వారిని పక్కన పెట్టడం అన్యాయం కాదా? అని ఆ ఎస్ఐలు ప్రశ్నిస్తున్నారు.300 మందికి న్యాయం జరగలేదు: రాష్ట్ర వ్యాప్తంగా 2012 బ్యాచ్‌కు చెందిన సుమారు 300 మంది ఎస్ఐలు ఇంకా ప్రమోషన్ లేకుండా ఉన్నారు. వారిలో కేవలం సుమారు 60 మందికి మాత్రమే ప్రమోషన్లు లభించాయి. మిగిలినవారి విషయంలో అధికారులు నిరక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితి పరిశీలిస్తే, పదోన్నతులు నిలిచిపోవడమే గాక వారికి కలిగిన ఉత్సాహం, సేవా తత్పరతపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఖాళీలేమైపోయాయి..?

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఇప్పటికే అనేక విభాగాల్లో వందలాదిగా పదవులు ఖాళీగా ఉన్నాయని వివరాలు చెబుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో (టిజీఎన్ఏబీ) టీఎస్ ఆర్టీసీ భద్రతా విభాగం.. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (CID).. ఇంటెలిజెన్స్.. విజిలెన్స్ !! ఎన్ఫోర్స్‌మెంట్ 23 పోస్టులు అవినీతి నిరోధక శాఖ (ACB) 43 పోస్టులు .. హైదరాబాద్, సైబరాబాద్, రాచకోడె కమిషనరేట్‌లు.. రోడ్ సేఫ్టీ, మెట్రో భద్రతా విభాగం, డయల్ 112 ఇలా విభాగాల వారీగా అనేక ఖాళీలు ఉన్నప్పటికీ, వీటిని తక్షణం భర్తీ చేయాలనే అలోచన లేకపోవడమే సిబ్బంది ఆవేదనకు కారణమవుతోంది.

### ఉన్నతాధికారుల నిరక్ష్యమ్లా?

ప్రమోషన్ల సమస్యను పలుమార్లు ప్రతిపాదించినా, కేడర్ రివ్యూ-ఖాళీల లభ్యత పేరుతో ఉన్నతాధికారులు కాలయాపన చేస్తున్నారని ఎస్ఐలు ఆరోపిస్తున్నారు.ఒకే సారీ ఎంపికైన మాలో కొంతమందికి ప్రమోషన్లు ఇచ్చి మరికొందరికి మొండి చేయి చూపడం పోలీసు వర్గాలకే కాక సమాజానికీ నష్టం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం జోక్యం తప్పనిసరి : పోలీసు ఉద్యోగం ఎప్పటికీ ఒత్తిడి, మానసికభారం నిండినదే. అలాంటి వాతావరణంలో ప్రజలకు భరోసా కల్పించే స్థాయికి వచ్చిన ఎస్ఐలకు సకాలంలో పదోన్నతులు లభించకపోతే, అది మొత్తం పోలీసు వ్యవస్థలో క్రమశిక్షణ-ఉత్సాహాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అందుకే, 2012 బ్యాచ్ ఎస్ఐల ఆత్మగౌరవ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం మరియు పోలీస్ ఉన్నతాధి కారులు వెంటనే జోక్యం చేసుకోవాలని పోలీసు వర్గాలు ఘోషిస్తున్నాయి. ప్రమోషన్లపై సమస్యపై రెవన్యూ మంత్రికి వినతి పత్రం. తాము మేము 2012 బ్యాచ్ కి చెందిన పాత 5వ జోన్ (వరంగల్) కు సంబంధించిన సబ్ ఇన్స్పెక్టర్లమని తమ బ్యాచ్ లో మొత్తం 146 మంది నియామకం కాగా అందులో 45 మందికి 2021 కి చెందిన ప్యానెల్ సంవత్సరం లో ప్రమోషన్స్ రావడం జరిగింది. వారికి ప్రమోషన్ వచ్చి 5 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు. అయితే గత ప్రభుత్వం సరైన ప్రామాణికత లేకుండా తీసుకు వచ్చిన 317 జీవో వలన పాత 6 వ జోన్ లోని కొన్ని జిల్లాలు మల్టీజోన్ 1 లో కలవడం వలన 66 మంది శీ। లు వచ్చి మా యొక్క పాత సీనియారిటి లిస్ట్ లో మా ముందుకు వచ్చి మాకు కేటాయించిన ప్రమోషన్స్ ని వాళ్ళు తీసుకోవడం జరిగిందని దీని వల్ల తాము ఇంకా 102 మంది శీ। లము ప్రమోషన్ రాక ఇబ్బంది పడడం జరుగుతుందని, తాము శీ। ఉద్యోగం లోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తి అయినది 13 సంవత్స్నర రన్నింగ్ అవుతుందని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎవరు కూడా ఇన్ని సంవత్స రాలు ఎస్ఐ గా చేసిన సందర్భాలు లేవుఅని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ అప్గ్రేడేషన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పాత 6వ జోన్ లో అప్గ్రేడేషన్ చేయడం జరిగింది కానీ పాత 5 వ జోన్ అయిన వరంగల్లో మాత్రం ఇప్పటికీ అప్గ్రేడేషన్ కి 79 పోలీస్ స్టేషన్లు నోచుకోలేదని, తెలంగాణ లో కొత్త జిల్లా లను ఏర్పాటు చేసి వాటికి తగిన విధంగా పోలీస్ స్టేషన్ లను పెంచ లేదని, వాటిని పెంచి వారికి ప్రమోషన్స్ వచ్చే విధంగా చూడలని కోరుతున్నారు




# సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం గా తిరుమలరావు బాధ్యతల స్వీకరణ

### అభినందనలు తెలిపిన చైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్. బలరామ్



కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో డైరెక్టర్ ఈ అండ్ ఎం గా నియమితులైన మోకాళ్ల తిరుమలరావు సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలలో ఈ అండ్ ఎం శాఖ ఎంతో కీలకమైన పాత్ర కలిగి ఉందని, ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ పూర్తి పని గంటలు యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలలో భాగంగా పెద్ద ఎత్తున సోలార్, థర్మల్ ప్రాజెక్టులతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరిస్తోందని, ఈ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. తనపై నమ్మకం ఉంచి సంస్థలో ఉన్నత స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి మోకాళ్ల తిరుమలరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంస్థ లక్ష్యాలకు కట్టుబడి ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు తమ శాఖ సమర్థంగా పనిచేసేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో తొలిసారిగా గిరిజనుల్లోని కోయ తెగ కు చెందిన అధికారికి డైరెక్టర్ బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

# వరదలపై అప్రమత్తంగా ఉండాలి

### వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలి..

### వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి

కొత్తగూడెం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:

ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత ఏడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి కేంద్రం నుంచి నిధులు రాకపోవడం పైన ఆరా తీసారు. త క్షణమే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయం లో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రం లో చెరువుల పరిస్థితి పైన సమగ్ర అధ్యయనం చేయాలని, ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కలెక్టర్లు నివేదిక సమర్పించాలని అన్నారు. వర్షాలు,వరదల కారణం గా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని, గత సంవత్సరం ఏర్పాటు చేసిన ఎస్డి ఆర్ ఎఫ్ వరదల సమయంలో బాగా పనిచేసిందని అన్నారు. ఎన్డీ ఆర్ ఎఫ్ తో పని లేకుండా ఎస్డీఆర్ ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాలని, రాష్ట్రం లో వర్షాల కారణంగా 1052 చోట్ల 1023 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. రోడ్ల డ్యామేజ్ పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని, హెచ్ఎం డీ ఏ పరిధిలో చెరువుల నోటిపై వెంటనే జరగాలని, వరదలలో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని, చనిపోయిన జంతువుల కు కూడా పరిహారం ఇవ్వాలని అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే..కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అందరు కలెక్టర్లు,ఎస్పీ లు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మరి కొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ పైన సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి నివేదిక ఇవ్వాలని అన్నారు.






విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : ఖమ్మం రూరల్,
ఖమ్మం కార్పొరేషన్, ఏన్కూర్
భద్రాద్రి కొత్తగూడెం : జూలూరుపాడు,
సుజాతనగర్, టేకులపల్లి
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజనల్ మేనేజర్
సెల్ : 8008003364

# పెన్షన్ దారుల సన్నాక సభకు విజయవంతం చేయండి..

**మునుగోడు సెప్టెంబర్ 01 (ప్రభాత వార్త)**

సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్దారుల సన్నాక సభను విజయవంతం చేయాలనిఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేయూత పెన్షన్దారుల సన్నాక సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు అని తెలిపారు. వృద్ధుల వితంతువులకు 2 వేల రూపాయల పెన్షన్ 4 వేల రూపాయలకు పెంచాలని వికలాంగులకు 4వేల రూపాయల నుంచి 6 వేల రూపాయలకు పెంచాలని నరాలువచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్



ఇవ్వాలని కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుంచి చేయూత పింఛన్దారులను వృద్ధులను వితంతువులను వికలాంగులను,గీత కార్మికులను,చేనేత కార్మికులను చైతన్యవంతులను అధిక సంఖ్యలో తరలించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి.సహదేవులు, మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ,మర్రిగూడ మండల విహెచ్పిఎస్ మండల కోశాధికారి బొంత దశరథ, అంజనేయులు,నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు శివ మాదిగ మునుగోడు,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ,చండూరు మండల ఉపాధ్యక్షులు గంట కంపు రమేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు పరమేష్ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీవిబి పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ాచింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 1:**



నాలుగు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు హాజరై ప్రారంభించనున్నట్లు మండల అధికారులు, నాయకులు సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా మండల అధికారులు తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ రామచందర్ రావు, ఎంపిఓ భూపాల్ రెడ్డి , మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి , డి సి సి బి డైరెక్టర్ రంగాచారి కలిసి పాఠశాల భవనాన్ని పరిశీలించి. ప్రారంభోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు.

# కామేపల్లి లో వాన.... వరపొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

## ఎడతెరిపిలేని వర్షంతో ప్రజాజీవనానికి అంతరాయం

**కామేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలంలో ఆదివారం రాత్రి నుండి





సోమవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది.ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురియటంతో మండల పరిధిలోని గ్రామాల్లో వాగులు,వంకలు,కుంటలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి.చెరువులు సైతం నీటితో నిండి కళకళలాడుతూ పరవళ్ల తొక్కుతున్నాయి. సాగునీటి వనరులకు సమీపం లో రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన వరి,పత్తి పంటలు నీట మునిగాయి.దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎడతెరిపి లేని వర్షంతో సామాన్య ప్రజా జీవనానికి అంతరాయం కలిగింది.పల్లెల్లో రహదారులు వాన... వరదతో మునిగిపోయాయి.దీంతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు పడిన బాధలు అన్నీ.. ఇన్నీ..



కావు. వరుణ దేవుడు శాంతించి పంటలను కాపాడాలని రైతులు, వ్యవసాయ కూలీలు వేడుకుంటున్నారు.

## శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఆరేళ్ల సైదులు



**మునుగోడు, సెప్టెంబర్ 01 (ప్రభాత వా**

మండల కేంద్రంలోని పద్మశాలి కుటుంబానికి చెందిన రావిరాల శ్రీను సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. మానవతా దృక్పథంతో అండగా నిలిచిన ఆయన తీరును గ్రామస్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రెడ్డిమల్ల యాదగిరి, మిరియాల సత్తయ్య, రావిరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత కంట కన్నీరే మిగిలే.. దండి సురేష్

**కొణిజర్ల సెప్టెంబర్ 01 (ప్రభాత వార్త):**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నాటి నుండి అన్నదాతలకు ఓ ప్రక్క యూరియా అందక పంటలు కునారిల్లుతుండగా, మరోపక్క భారీ వర్షాలకు పంటలు నీటమునిగి పూర్తి స్థాయిలో దెబ్బతినడంతో సర్వం కోల్పోయి చివరికి రైతన్న కళ్ళల్లో కన్నీరు తప్ప మిగిలిందేమీ లేదని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు , వరదల వల్ల , కొణిజర్ల మండలంలోని తనికెళ్ళ గ్రామం లోని పంట పొలాల్లో దిగి నీట మునిగిన వరి పంటను, దెబ్బతిన్న ప్రత్తి ,పెసర పంటలను సోమవారం పరిశీలించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి రైతులు అనేక కడగండ్లకు గురవుతూ , సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు . జూన్ నెలలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగా కొంచెం ముందు వెనుకగా రైతులు పత్తి పెసర పంటలు వేయగా తీవ్రమైన ఎండల వల్ల పంటలు దెబ్బతిన్నాయన్నారు. మిగిలిన పంటలైన కాపాడుకుందాం అనుకున్న సందర్భంలో భారీ వర్షాలు ,వరదల వల్ల పంటలు నాశనం అయ్యాయని , ఈ పరిస్థితుల్లోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు చూపు లేకపోవడం వల్ల యూరియా కొరత తలెత్తిందని విమర్శించారు.



ఇలా అన్ని విధాలుగా రైతులు నష్టపోయి కోలుకోలేని పరిస్థితులు దాపరించినాయని వాపోయారు. పంటల భీమా పథకం రైతుల్ని ఆదుకోలేని విధంగా పలులోసుగులు ఉన్నాయని విమర్శించారు. రైతును యూనిట్ గా తీసుకొని పంట నష్టానికి బీమా చెల్లించాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే రైతులు వరి , ప్రత్తి , పెసర పంటలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని వెంటనే రైతులను ఆదుకోవాలని ఎకరా వరికి ఇరవై వేల రూపాయలు, ప్రత్తి ,పెసర పంటలకు ఎకరాకు ముప్పై వేల రూపాయలు చెల్లించి రైతులను ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నగదును అందించాలని కోరారు. వేలాది ఎకరాల్లో వరి పంటలు నీళ్లల్లో మునిగి పాచి పోయే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రత్తి పంట ఎర్రబారిందని, నీరు చిప్పు పడిందన్నారు. నిత్యం వర్షంతో పెసర పంట బుజాడాలు అయ్యాయని తెలిపారు. భారీ వర్షాలకు వరదలకు దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. నీట మునిగిన పంటలను పరిశీలించడానికి వచ్చిన బృందంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు , జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండ పాటి రమేశ్,సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, మిడి కంటి వెంకటిరెడ్డి , సిపిఐ కొణిజర్ల మండల పార్టీ కార్యదర్శి గడల భాస్కర్ రావు ,సహాయ కార్యదర్శి మణిగ కోటేశ్వరరావు , గ్రామ శాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావు , బానోత్ రామయ్య పెదమల్ల రత్తమయ్య పొట్లపల్లి నరసింహారావు , నరేష్ సీతారాములు , లాకావత్ రాములు , కమటాల భిక్షం , సంగెపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం




**కామేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):**

పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్వైజర్ పారుపల్లి లక్ష్మి గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, మహిళలకు పిలు పునిచ్చారు.మండల కేంద్రమైన కామేపల్లి లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను పురస్కరిం చుకొని సోమవారం భారీ ర్యాలీ నిర్వ హించారు.అనంతరం సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ పోషకాహార ప్రయోజనా లపై ప్రతి ఒక్కరూ అవగాహన అలవర్చు కోవాలని కోరారు.లోప పోషణను నివారిం చాలని తద్వారా రక్తహీనతను అధిగమిం చాలని కోరారు.ఈ ర్యాలీ లో అంగన్వాడీటీచర్లు దుగ్గి పాపారాణి, డి.వసంత, పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, ఎస్. సత్యవతి, క్రాంతి, లక్ష్మి,నిర్మల తదితరు లు పాల్గొన్నారు.

## మనోజ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

**కొణిజర్ల సెప్టెంబర్ 01 (ప్రభాత వార్త):**

మండల పరిధిలో చిన్నగోపతి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి సోమవారం మృతుని తండ్రి పగడాల నగేష్ ఇంటికి వచ్చి మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలు వేసే ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదారుస్తూ ధైర్యం ఉండాలని ఆమె కోరారు. పుట్టిన వాడు గిట్టక మారడని ఎప్పుడైనా అందరూ చనిపోయేవారమని ధైర్యంగా ఉంటూ, బీటెక్ పూర్తి చేసిన చిన్న కుమారుడు మహేంద్ర ధోని ఉన్నత భవిష్యత్తు కోసం కృషి చేయాలని ఆమె కాంక్షి ంచారు. మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళి అర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, రైతు భరోసా కమిటి మాజీ చైర్మన్ కిలార్ మాధవరావు, కంది బండ రామారావు,మాజీ ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య,ఖాదర్ బాబు,బండారు కృష్ణ,వీరభద్రం,పగడాల వీరస్వామి,కొమ్ము జయపాల్, పొట్లపల్లి రామకృష్ణ,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, బుర్రి కొండయ్య,నవల కృష్ణయ్య, వేణు ఉన్నారు.